జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన దినపత్రికలో
మంత్లీ అడ్వర్టైజ్‌మెంట్స్
4x5. Rs. 13,000/- p.m.
8x10. Rs. 24,000/- p.m.
12x10. Rs. 36,000/- p.m.
5 లైన్ల క్లాసిఫైడ్ యాడ్ రూ.5000/- p.m.
Quarter Page (16x20) Ad (1st Page) Rs. 96,000/- p.m.
Contact : 8886022523, 9000621111, 9948725373

సంపుటి 16 సంచిక 98 విశాఖపట్నం శుక్రవారం 01 డిసెంబరు 2023 8 పేజీలు వెల : 5.00

### పంతం నెగ్గించుకున్న ఏపీ ప్రభుత్వం..

# సాగర్ నుంచి నీటి విడుదల..



నాగార్జునసాగర్ : నాగార్జున సాగర్ నీటి విషయంలో ఏపీ ప్రభుత్వం పంతం నెగ్గించుకుంది. డ్యాం నుంచి కుడి కాలువకు ఒంగోలు చీఫ్ ఇంజినీర్ అధ్వర్యంలో మోటార్లకు సెపరేట్‌గా విద్యుత్ కనెక్షన్ ఇచ్చి.. అధికారులు గేట్లు ఎత్తారు. 5వ గేట్ నుంచి 2 వేల క్యూసెక్కుల తాగునీటిని విడుదల చేశారు. ఇదిలా ఉంటే.. ఇవాళ తెల్లా రుజాము నుంచి నాగార్జునసాగర్ ప్రాజెక్ట్‌పై ఊహించని హైడ్రామా కొనసాగుతోంది. రాత్రికి రాత్రి ప్రాజెక్ట్‌పై పెద్దఎత్తున బలగాలను మోహరించింది ఏపీ ప్రభుత్వం. ఆంధ్రా భూభాగంలో ఉన్న గేట్లను కంట్రోల్‌లోకి తీసుకుంది. సాగర్‌లో మొత్తం 26 గేట్లు ఉంటే 13 గేట్లను స్వాధీనం చేసుకుంది. పోలింగ్ మొదలవడానికి కొద్దిగంటల ముందు ఇది జరగడంతో ప్రాజెక్ట్‌పై తీవ్ర ఉద్రిక్తత ఏర్పడింది. ఏపీ చర్యలను అడ్డుకునే ప్రయత్నం చేశారు తెలంగాణ పోలీసులు. 13వ గేటు దగ్గర ఏపీ పోలీసులు పెట్టిన బారికేడ్లు, ముళ్ల కంచెలను తొలగించాలని కోరారు. అయితే, 13 గేట్లు తమ పరిధిలోకి వస్తాయంటోంది ఏపీ ప్రభుత్వం. బారికేడ్లు తొలగించడానికి ఏపీ పోలీసులు ఒప్పుకోకపోవడంతో ప్రాజెక్ట్‌పై హైడ్రామా కొనసాగింది. కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు ఆదేశాల ప్రకారం సాగర్ నిర్వహణ బాధ్యత తెలంగాణ ప్రభుత్వానికి ఉంటుంది. నీటి విడుదల, భద్రతా విషయంలో ఇప్పటివరకూ ఇదే కొనసాగింది. ఇప్పుడు ఏపీ అధికారులు తమ పరిధిలోకి వచ్చే 13 గేట్లు స్వాధీనం చేసుకుంటూ డ్యామ్ మధ్యలో ముళ్లకంచె వేయడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

# తెలంగాణలో ముగిసిన పోలింగ్

### 70శాతం పైగా ఓటింగ్



హైదరాబాద్: తెలంగాణలో పోలింగ్ ముగిసింది.. మొత్తం 119 నియోజకవర్గాలలో నేటి ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమై సాయంత్రం అయిదు గంటల వరకు పోలింగ్ ప్రక్రియ కొనసాగింది..అయిదు గంటలలోపు పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న ఓటర్లకు అధికారులు ఓటు వేసే అవకాశం కల్పించారు. కాగా సమస్యాత్మక 13నియోజకవర్గాలలో సాయంత్రం నాలుగు గంటలకే ముగిసింది.. కాగా మొత్తం 2290 మంది అభ్యర్థులు ఈ ఎన్నికలలో పోటీ చేశారు..మొత్తం ఓటర్ల సంఖ్య 3 కోట్ల 26 లక్షల 13వేల 205.. ఇక ఓట్ల లెక్కింపు డిసెంబర్ మూడో తేదిన చేపడతారు.. ప్రస్తుతం అందుతున్న సమాచారం ప్రకారం 70 శాతం పైగా ఓటింగ్ నమోదైంది.. గ్రామీణ, సెబీ అర్బన్ నియోజకవర్గాలలో భారీ పోలింగ్ జరిగింది.. విద్యాధికులు అధికంగా ఉన్న హైదరాబాద్ లో పోలింగ్ సరళి దారుణంగా ఉంది..2019 లో ఇక్కడ 50 శాతం ఓటింగ్ నమోదు కాగా, ఈసారి ఆ మార్క్ చేరుకోవడం కష్టంలో కనిపిస్తున్నది. ఇది ఇలా ఉంటే 2019లో మొత్తం 119 నియోజకవర్గాలలో మొత్తం 73శాతం పోలింగ్ జరిగింది.. ఈసారి కూడా ఆ శాతానికి అటు ఇటుగా ఉండవచ్చని అంటున్నారు.

### అవుకు రెండో టన్నెల్‌ను

# జాతికి అంకితం చేసిన జగన్




అవుకు/నంద్యాల : అత్యాధునిక పరిజ్ఞానంతో నిర్మించిన అవుకు రెండో టన్నెల్‌ను ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించి జాతికి అంకితం చేశారు. అవుకు మండలం మెట్టుపల్లె సమీపంలో అవుకు రెండో టన్నెల్ ను జాతికి అంకితం చేసి పైలాన్ ను ఆవిష్కరించి రిజర్వాయర్ నుంచి అదనంగా 10,000 క్యూసెక్కులు వెరసి మొత్తం 20,000 క్యూసెక్కుల నీటిని అవుకు రిజర్వాయర్ కు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి విడుదల చేశారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో 567 కోట్ల రూపాయలతో పూర్తి చేసిన రెండో సొరంగం పనుల ఫోటో ఎగ్జిబిషన్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.జిల్లా ఇంచార్జ్ మంత్రి ఎస్.బి.అంజాద్ బాషా, జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్, జలవనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు, కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం, జలవనరుల ప్రభుత్వ సలహాదారు గంగుల ప్రభాకర రెడ్డి, మైనారిటీ సంక్షేమ ప్రభుత్వ సలహాదారు హాబీబుల్లా, ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, జలవనరుల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శశిభూషన్ కుమార్, జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి, నంద్యాల పార్లమెంట్ సభ్యులు పోచా బ్రహ్మానంద రెడ్డి, ఎమ్మెల్సీ ఇషాక్ బాషా, బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే తోగూర్ ఆర్థర్, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే బ్రిజేంద్రనాథ్ రెడ్డి, శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి, మార్క్ ఫెడ్ చైర్మన్ పి.పి.నాగిరెడ్డి, నంద్యాల జిల్లా వ్యవసాయ మండలి చైర్మన్ వంగాల భరత్ కుమార్ రెడ్డి, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ విజయ మనోహరి, గ్రంధాలయ సంస్థ చైర్మన్ సుభాష్ చంద్రబోస్, తదితరులు రాష్ట్ర ముఖ్యమంత్రి వెంట వున్నారు.



### ఢిల్లీలో కనిష్టానికి పడిపోయిన ఉష్ణోగ్రతలు

న్యూఢిల్లీ : ఢిల్లీలో ఉష్ణోగ్రతలు కనిష్టానికి పడిపోయాయి. గురువారం ఉదయం ఉష్ణోగ్రత 12.6 డిగ్రీల సెల్సియస్‌గా నమోదు కాగా, ఇది సీజన్ సగటు కంటే రెండు నాచ్‌లు ఎక్కువగా ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండి) తెలిపింది. గరిష్ట ఉష్ణోగ్రత 24 డిగ్రీల సెల్సియస్‌గా ఉండవచ్చని అంచనా వేసింది. వాతావారణం మేఘావృతమై ఉందని, చిరు జల్లులు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఉదయం 8.30 గంటలకు తేమశాతం 96 శాతంగా ఉంది. వాయు నాణ్యతా ప్రమాణం (ఎక్యూఐ) 366గా నమోదైందని, చాలా పేలవంగా ఉన్నట్లు కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి (సిపిసిబి) వెల్లడించింది.

### జన ఔషధి కేంద్రాలను పెంచే ప్రతిపాదనను ప్రారంభించిన ప్రధాని



న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా జన ఔషధి కేంద్రాల సంఖ్యను పెంచేందుకు అవసరమైన ప్రతిపాదనను ప్రధాని మోడీ గురువారం ప్రారంభించారు. సబ్సిడీ ధరలకు ఔషదాలను విక్రయించే జన ఔషధి కేంద్రాల సంఖ్యను పదివేల నుండి 24 వేలకు పెంచుతున్నట్లు తెలిపారు. 'వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర ' లబ్ధిదారులతో వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రధాని మోడీ మాట్లాడారు. పథకాల ప్రయోజనాలు అర్హులైన లబ్ధిదారులందరికీ సకాలంలో అందేలా చూడటం ద్వారా ప్రభుత్వ పథకాల సఫలమయ్యేలా చూడటమే లక్ష్యంగా ఈ వికసిత్ భారత సంకల్ప్ యాత్రను చేపట్టినట్లు ప్రధాన మంత్రి కార్యాలయం (పిఎంఒ) ఓ ప్రకటనలో తెలిపింది. ఈ సందర్భంగా దియోఘర్‌లోని ఎయిమ్స్‌లో 10,000 మైలు రాయి జన్ ఔషధి కేంద్రాన్ని జాతికి అంకితం చేశారు. అలాగే ' డ్రోన్ దీదీ యోజన' ని కూడా ప్రారంభించారు. వ్యవసాయ ప్రయోజనం కోసం రైతులకు అద్దె సేవలను అందించడానికి 2024-25 నుండి 2025-26 మధ్య కాలంలో ఎంపిక చేసిన 15,000 డ్వాక్రా బృందాలకు డ్రోన్‌లు అందించడం డ్రోన్ దీదీ యోజన లక్ష్యమని పేర్కొంది.

### భారత్‌కు మరిన్ని యుద్ధ విమానాలు..

#### భారీ డీల్‌కు ఓకే చెప్పిన డిఫెన్స్ ప్యానెల్

న్యూఢిల్లీ: మరిన్ని యుద్ధ విమానాలను భారత్ సమకూర్చుకోనున్నది. దీనికి సంబంధించిన భారీ డీల్‌కు డిఫెన్స్ ప్యానెల్ ఓకే చెప్పింది. భారత వైమానిక దళం (ఐఏఎఫ్) కోసం 97 తేజస్ లైట్ కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్‌ల కొనుగోలుకు కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ గురువారం ఆమోదం తెలిపింది. అలాగే మరిన్ని యుద్ధ విమానాలు పొందేందుకు లైన్ క్లియర్ చేసింది. 156 ప్రచండ్ యుద్ధ హెలికాప్టర్ల కొనుగోలుకు కూడా అనుమతించింది. వీటిలో 90 హెలికాప్టర్లు ఆర్మీకి, 66 హెలికాప్టర్లు ఐఏఎఫ్‌కు కేటాయించనున్నారు. కాగా, ఇండియన్ ఎయిర్ ఫోర్స్ (ఐఏఎఫ్)కు చెందిన ఎస్‌యూ-30 ఫైటర్ ఎయిర్‌క్రాఫ్ట్ అప్‌గ్రేడ్ ప్రోగ్రామ్‌కు కూడా డిఫెన్స్ అక్విజిషన్ కౌన్సిల్ ఆమోదం తెలిపింది.

# ఉత్తరాంధ్రకు ఉత్తి మాటలే

### సాగునీటి ప్రాజెక్టులపై చిత్తశుద్ధి కరువు పూర్తి చేయడానికి కొత్త గడువులు



అమరావతి : రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతమయిన ఉత్తరాంధ్ర జిల్లాల సాగునీటి ప్రాజెక్టుల పూర్తిపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి కరువైంది. దశాబ్దాల తరబడి ఈ ప్రాజెక్టులు పూర్తికి నోచుకోని పరిస్థితి వుంది. వైసిపి ప్రభుత్వం వచ్చిన తొలినాళ్లలో రాష్ట్రంలో 54 ప్రాజెక్టులను ప్రాధాన్యతా ప్రాజెక్టులుగా గుర్తించి వాటిని 2024 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ నాలుగన్నర ఏళ్లలో ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఒక్క ప్రాజెక్టునూ పూర్తి చేయలేదు. ఉత్తరాంధ్ర జిల్లాల్లో కీలక ప్రాజెక్టులు పూర్తికి ప్రభుత్వం వాయిదాల మీద వాయిదాలు వేస్తున్న తీరుపట్ల రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో తాగు సాగునీటికి కీలకమైన ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టు దశాబ్దాలుగా సాగుతూనే వుంది. 2009లో మొదలు పెట్టిన ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టు నత్తనడకన సాగుతోంది. ఈ ప్రాజెక్టును 2020 జూన్ నాటికి పూర్తి చేస్తామని ప్రకటించిన ప్రభుత్వం ఈ నాలుగన్నర ఏళ్లలో ఒక్క రూపాయి ఖర్చు చేయలేదు. ఇప్పుడు 2026 జూన్ నాటికి పూర్తిచేస్తామని అంటోంది. మరో కీలకమైన ప్రాజెక్టు వంశధార ప్రాజెక్టుది అదే దారి. రూ.1,616 కోట్లతో చేపట్టిన ఈ ప్రాజెక్టును జూన్ 2020 నాటికి పూర్తి చేస్తామని ప్రకటించగా, ఇప్పటివరకు మొదటిఫేజ్ మాత్రమే పూర్తయింది. 2024 ఫిబ్రవరిలో రెండో ఫేజ్ పూర్తి చేస్తామంటూ కొత్త లక్ష్యాన్ని ప్రకటించింది. ఈ ప్రాజెక్టుకు ఈ నాలుగన్నర ఏళ్లలో రూ.90 కోట్లను ఖర్చు చేసింది. తోటపల్లి రిజర్వాయర్ కూడా నత్తనడకన సాగుతోంది. ప్రాజెక్టు లక్ష్యం 2020 జూన్ కాగా 2025 జూన్‌కు లక్ష్యాన్ని మార్చింది. (మిగతా 2లో..)

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్
(Redd . No.AMC/VSP/DCO/2008/2446 Dated 07-03-2008)
SNEHA MACS
PAY BACK TO SOCIETY SNEHA CLUB
డిసెంబర్ 6న
బాబా సాహెబ్ అంబేడ్కర్
వర్ధంతి జ్ఞాపకార్థం
మీ డిపాజిట్ పై 13% వడ్డీ
ఇవ్వబడును.
ఈ సువర్ణావకాశం
డిసెంబర్ 31 వరకు
డిపాజిట్ చేసిన వారికి మాత్రమే
ఆంధ్రప్రదేశ్ - విశాఖపట్నం : 0891-2791205, 9246663046, 7660027696 చింతలపూడి : 7660027675
తెలంగాణ- హైదరాబాద్: 040-29299989,7660027682 పొన్నూరు: 9618444604
ఆంధ్రప్రదేశ్ డోర్ నెం. 50-61-3, సీతంపేట, రాజేంద్రనగర్ , విశాఖపట్నం- 530016
తెలంగాణ: డోర్. నెం. 6-29-3, మూడవ అంతస్తు, దేలత్ ప్లాజా, లక్డికపూల్. హైదరాబాద్ -500004
E-mail:snehamacsltd@gmail.com

## ఓటు హక్కుకు ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలి



కనిగిరి ప్రజాపాలన ప్రతినిధి : కనిగిరి నియోజకవర్గం పామూరు మండలంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు కొత్తగా ఓటు హక్కుకు దరఖాస్తు చేసుకోవాలని పామూరు మండల తహసిల్దార్ ఆవుల సురేష్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు నమోదుకు డిసెంబర్ 9వ తేదీ వరకు అవకాశం ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. ఓటు హక్కు పొందడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలియజేశారు. ఫారం – 7 ద్వారా వచ్చిన దరఖాస్తులను నిష్పక్షపాతంగా విచారణ జరిపి ఓటర్ కార్డును బిఎల్ఓ ల ద్వారా పంపిణీ చేస్తామని తహసిల్దార్ ఆవుల సురేష్ తెలియజేశారు.

## నార్కట్ పల్లిలో ఓటు హక్కు వినియోగించుకున్న టీఆర్ఎస్"పల్లకి"గుర్తు అభ్యర్థి టైగర్ పురం సంతోష్ కుమార్ ఆయన సతీమణి....




నల్లగొండ జిల్లా ప్రజాపాలన ప్రతినిధి :నార్కట్ పల్లి పట్టణ కేంద్రంలోని స్థానిక హైస్కూల్ గురువారం రోజున బూత్ నెం.142,143 లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కల్పించిన తమ ఓటు హక్కును వినియోగించుకున్న మన టీఆర్ఎస్ పార్టీ నకిరేకల్ అసెంబ్లీ "పల్లకి"గుర్తు ఎమ్మెల్యే అభ్యర్థి పురం సంతోష్ కుమార్ ఆయన సతీమణి పురం గ్లోరి దంపతుల గార్లు...

## నూతన వధూవరులను ఆశీర్వదించిన టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని



చిన్నగొట్టిగల్లు : ప్రజాపాలన ప్రతినిధి :చంద్రగిరి నియోజకర్గం, చిన్నగొట్టిగల్లు మండలం రంగన్నగారిగడ్డ పంచాయతీ పరిధిలోని నివాసులైన చిత్తూరు జిల్లా పరిషత్ మాజీ అధ్యక్షులు వలసారెడ్డి సిద్దరామిరెడ్డి మనవడు వివాహ మహోత్సవ రీసెప్షన్ కు హాజరైన చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు చంద్రగిరి నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని. అనంతరం నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమం



ఎచ్చెర్ల ప్రజాపాలన ప్రతినిధి :మండల కేంద్రంలో వెలసిన శ్రీ శిరిడి సాయిబాబా సమేత శ్రీ జ్ఞాన సరస్వతీ దేవాలయ ఆవరణంలో గురువారం భారీ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సుమారు 3000 మంది ఈ అన్నదాన కార్యక్రమానికి హాజరైనట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈనెల 14వ తేదీ నుండి ప్రారంభమైన కార్తీక మాసం సందర్భంగా అనేక పూజా కార్యక్రమాలను చేపడుతున్నారు. లక్ష దీపారాధన, ఆకాశదీపాలు, స్వామివారి ఊరేగింపు, భజన కార్యక్రమం, తదితర కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం భారీ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అదేవిధంగా డిసెంబర్ 12వ తేదీన భజన కార్యక్రమం ఉంటుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## ఫైబర్ నెట్ కేసులో చంద్రబాబు ముందస్తు బెయిల్ పిటిషన్ పై సుప్రీంకోర్టులో 12న విచారణ..



ఢిల్లీ: ప్రజాపాలన ప్రతినిధి : డిసెంబర్ 12వ తేదీ మధ్యాహ్నం 2గంటలకి విచారణ చేస్తామన్న ధర్మాసనం.. అప్పటి వరకు ఫైబర్ కేసులో బాబుపై ఎటువంటి చర్యలు తీసుకోవద్దు.. కేసు విచారణ జరిపిన జస్టిస్ అనిరుద్ధ బోస్, జస్టిస్ బేలా ఎం. త్రివేదిల బెంచ్

# వర్మీకంపోస్ట్‌తో నేల సారవంతం

**బాపట్ల డాక్టర్ ఎన్టీఆర్ వ్యవసాయకళాశాల అసోసియేట్ డీన్ డా.డి.డి స్మిత్**



వేటపాలెం, నవంబర్ 30, ప్రజాపాలన : వర్మీకంపోస్ట్ తో నేల సారవంతమవుతుందని, బాపట్ల డాక్టర్ ఎన్టీఆర్ వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ డి.డి.స్మిత్ అన్నారు. బాపట్ల డాక్టర్ ఎన్టీఆర్ వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో, చీరాల ప్రొటెక్ట్ ఎన్.జి.ఓ.సంస్థ సహ కారంతో, భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి ఆర్థిక సహాయంతో, వేటపాలెం మండలం లక్ష్మీపురంలోని జీవ వైవిధ్య మండలి వారి నర్సరీ ఆవరణలో, వర్మీకంపోస్టు తయారీ చేయు విధానంపై రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేట్ డీన్ డాక్టర్ డి.డి.స్మిత్ మాట్లాడుతూ, వర్మీకంపోస్టుతో నేల సారవంతమై, అన్నిరకాల పోషకాలు అందుతాయన్నారు. చీరాల వ్యవసాయశాఖ ఏడీఏ. బి.ఎఫ్రాయిమ్ మాట్లాడుతూ, ప్రభుత్వం రైతులకు అందిస్తున్న చేయూత పథకాలను, ఈ–క్రాప్ విధానాన్ని, వర్మీకంపోస్ట్ ఆవశ్యకతను వివరిం చారు. విశ్రాంత వ్యవసాయ శాస్త్రవేత్త, రిసోర్స్‌పర్సన్ డా. డి.వి.చంగల్ రావు మాట్లాడుతూ, భూసారాన్ని పెంచే మెళుకువలను, తక్కువ ఖర్చు తో వర్మీకంపోస్టు షెడ్ నిర్మాణం,వర్మీకంపోస్టు బెడ్ తయారీ విధానాన్ని వివరించారు.ప్రొటెక్ట్ సంస్థ సెక్రటరీ శవనం చంద్రారెడ్డి మాట్లాడుతూ, భూసారం పెంచుకోవడానికి వర్మీకంపోస్ట్ ఎంతగానో దోహదపడుతుందన్నారు.వర్మీ కంపోస్ట్ ఉపయోగాలు, సూక్ష్మ పోషక ఎరువుల నాణ్యత ను తెలియజేశారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.విజయప్రకాష్ మాట్లాడుతూ, ఎరువులయాజమాన్యం, పశుసస్యరక్షణ, వ్యాధుల నివారణ గురించి వివరించారు. అనంతరం వర్మీకంపోస్ట్ తయారీ విధానాన్ని వివరించే, కరపత్రాలను ఆవిష్కరించారు.వర్మీ కంపోస్ట్ బెడ్ తయారీ చేసే విధానా న్ని చేసి చూపించి, రైతులచే చేయించారు. కార్యక్రమంలో నిర్వాహకులు అసోసియేట్ ప్రొఫెసర్ డా.బి.హరిబాబు, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. బి. రాజ్ కిరణ్, మాజీ సర్పంచ్ జంగిలి వెంకట రామారావు (రాముడు), గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

# ఉత్తరాంధ్రకు ఉత్తి మాటలే..

(మొదటి పేజీ తరువాయి)

రూ.198 కోట్లు ఖర్చు చేస్తే పూర్తయ్యే తారకరామ తీర్థసాగర్‌ను కూడా 2020 సెప్టెంబర్ నాటికి లక్ష్యంగా పెట్టుకొని ఇప్పుడు 2025 జూన్ నెలకు మార్చారు. 18,500 ఎకరాలకు నీరందించే వంశధార నాగావళి ప్రాజెక్టు గత ప్రభుత్వ హయాంలో 70 శాతం పనుల వద్ద నిలిచిపోయింది. మద్దులవలస ఫేజ్–2 ప్రాజెక్టు ఈ ప్రభుత్వం వచ్చే నాటికే దాదాపు 80 శాతం పనులు పూర్తికాగా ఈ నాలుగన్నర ఏళ్లలో ఖర్చు చేసింది దాదాపుగా ఏమీ లేదు. మహేంద్రతనయ ప్రాజెక్టుల పరిస్థితి కూడా ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా తయారైంది. రూ.854 కోట్ల వ్యయమయ్యే ఈ ప్రాజెక్టు కింద భూసేకరణ పనులు కూడా నోచుకోని పరిస్థితి వుంది. దాదాపు 15 వేల కోట్లు ఖర్చు చేస్తే పూర్తయ్యే ఉత్తరాంధ్ర జిల్లాల్లో అన్ని ప్రాజెక్టులకు ఈ నాలుగన్నర ఏళ్లలో రూ 450 కోట్లను మాత్రమే ఖర్చు చేసింది. రాష్ట్రంలో అత్యంత తక్కువ సాగునీటి వసతి వున్న ఉత్తరాంధ్ర జిల్లాలకు సాగునీటి ప్రాజెక్టుల విషయంలో తీవ్ర అన్యాయం చేస్తోందనే విమర్శలూ ఉన్నాయి.

## ప్రఖ్యాత అమీన్ పీర్ దర్గాను సందర్శించిన సీఎం జగన్



కడప : మత సామరస్యానికి ప్రతీకగా, మహిమాన్విత సూఫీగా వెలుగొందుతున్న.. అమీన్ పీర్ దర్గాను సందర్శించడంతో తనజన్మ చరితార్థం అయ్యిందని, ఇది అదృష్టంగా, పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. ఇవాళ మధ్యాహ్నం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కడప అమీన్ పీర్ (పెద్ద దర్గా) దర్గాను సందర్శించి.. ప్రభుత్వ లాంఛనాలతో పూల చద్దార్ సమర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రితో పాటు జిల్లా ఇన్చార్జి మంత్రి ఆదిమూలపు సురేష్, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.బి.అంజాద్ బాషా, కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి, రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీనాథ్ రెడ్డి, నగర మేయర్ సురేష్ బాబు, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు, జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్, కడప నగర పాలక కమీషనర్ జి.ఎస్.ఎస్.ప్రవీణ్ చంద్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ మత సామరస్యానికి ప్రతీక అయిన కడప అమీన్ పీర్ దర్గాను సందర్శించడం తన అదృష్టంగా భావిస్తున్నానని ఆనంద పరవశులయ్యారు. ఈ దర్గా ఖ్యాతీ, మహిమలు.. ప్రపంచ వ్యాప్తంగా పరిమళిస్తున్నాయంటే.. కులమత తేడాలు లేకుండా ప్రజలంతా ఐక్యంగా భాగస్వామ్యం కావడమే ప్రధాన కారణమన్నారు. తాను పుట్టిన సొంత జిల్లాలో.. ఇలాంటి మహత్తరమైన, మహిమాన్వితమైన దర్గా ఉండడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. అంతకు మించి అమీన్ పీర్ దర్గాను అత్యంత భక్తిశ్రద్ధలతో ఆధారిస్తున్న జిల్లా ప్రజలు ఎంతో అదృష్టవంతులన్నారు. ఆ భగవంతుడి ఆశీస్సులతో.. అర్హులైన అన్నివర్గాల ప్రజలకు సంక్షేమ పథకాల ఫలాలు అందివ్వగలుగుతున్నామన్నారు. ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతూ.. ప్రభుత్వ సంక్షేమ పథకాలను పటిష్ఠంగా అమలు చేస్తూ.. మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రిగా, రాష్ట్ర ఉపముఖ్యమంత్రిగా మైనారిటీ ప్రజల సేవలో తరిస్తున్న.. మిత్రుడు ఎస్.బి.అంజాద్ బాషాకు అభినందనలు తెలుపుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో.. బద్వేల్ ఆర్డీవో వెంకట రమణ, డీఎస్పీ షరీఫ్, దర్గా మేనేజర్ ఎస్ఎండీ అలీఖాన్, ముజావర్ అమీర్, దర్గా కోఆర్డినేటర్ కుతుబుద్దీన్, హజ్ హౌస్ చైర్మన్ గౌసుల్లాజం, ఉర్దూ అకాడెమీ ఛైర్మెన్ నదీమ్, వేర్ హౌస్ ఛైర్మెన్ కరీముల్లా, అహమ్మద్, స్టేట్ మైనారిటీ కమీషన్ మెంబర్ హిదియతుల్లా, నాయకులు అహమ్మద్ భాష, షేక్ ఉమెర్, సయ్యద్ జైద్, డా.సోహేల్, అఫ్జల్ ఖాన్, స్థానిక, రెవెన్యూ అధికారులు, ప్రజాప్రతినిధులు, దర్గా కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న ఇళ్ళు సకాలంలో పూర్తి చేయండి: కమిషనర్ హరిత ఐఏఎస్

తిరుపతి : ప్రజాపాలన ప్రతినిధి :తిరుపతి అర్బన్ పరిధిలోని వారికి కట్టిస్తున్న జగనన్న ఇళ్ళు సకాలంలో, నిర్ణయించిన మేరకు పూర్తి చేసేలా అధికారులు పనులు చేయాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఐఏఎస్ ఆదేశాలు జారీ చేసారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో గురువారం హౌసింగ్ అధికారులు, మునిసిపల్ కార్పొరేషన్ ఇంజనీరింగ్ అధికారులతో కమిషనర్ హరిత ప్రత్యేక సమావేశం నిర్వహించగా, డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ హరిత ఐఏఎస్ మాట్లాడుతూ తిరుపతి నియోజకవర్గంలోని అర్హులైన ప్రజలకి చిందేపల్లి, సూరప్పకశం, ఎం.కొత్తపల్లి, జీ పాళెం, కల్లూరు, టిసి అగ్రహారం లే అవట్లలో నిర్మిస్తున్న ఇళ్ళ నిర్మాణాలను వేగవంతం చేసి, అనుకున్న మేరకు జనవరి నెలాఖారు కంతా పూర్తి చేయాలని, ఫిబ్రవరిలో లబ్ధిదారులకు అందజేసేలా గృహప్రవేశాలకు సిద్దం చేయాలన్నారు. ఇటుకల కొరత రాకుండా ఇటుకలు తయారు చేసే వారితో ముందే అగ్రిమెంట్ చేసుకోవాలని, అదేవిధంగా సిమెంట్, ఇసుక కొరత రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని కమిషనర్ హరిత సూచించారు. అన్ని లే అవుట్లలో నీరు, కరెంట్ అందుబాటులో వున్నాయని, ఎక్కడైన వాటిపై సమస్యలు వుంటె, తక్షణమే మరమ్మత్తులు చేయించి సిద్దంగా వుంచుకోవాలన్నారు. ఇంజనీరింగ్, హౌసింగ్ అధికారులు సమన్వయంతో ఇంటి నిర్మాణ కంట్రాక్టర్లతో పనులు చేయించాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఐఏఎస్ సూచించారు. ఈ సమావేశంలో హౌసింగ్ ఓ.ఎస్.డి రామచంద్రా రెడ్డి, పి.డి వెంకటేశ్వరరావు, డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, మునిసిపల్ ఇంజనీర్లు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి, డిఈలు పాల్గొన్నారు.



ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వారి దేవస్థానం ఇంద్రకీలాద్రిపై విఘ్నేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాసం సందర్భంగా దేవస్థానం నందు ప్రతి రోజు నిర్వహించు సహస్ర లింగార్చన సేవ.. ప్రత్యేక పూజలు పాల్గొన్న ఈవో కేఎస్ రామారావు

## ప్రజలకు ఇబ్బంది లేకుండా త్వరగా రోడ్లను పూర్తి చేయండి

**కాంట్రాక్టర్లతో కమిషనర్ సమావేశం**



ఎన్టీఆర్ జిల్లా ప్రజాపాలన ప్రతినిధి :విజయవాడ కార్పొరేషన్ ప్రజలకు ఇబ్బంది కలగకుండా త్వరగా రోడ్లను పూర్తి చేయండి అని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ కాంట్రాక్టర్లతో తమ చాంబర్లో నిర్వహించిన సమావేశం లో అన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ కాంట్రాక్టర్లతో మాట్లాడుతూ రోడ్లను సకాలంలో పూర్తి చేయాలని ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని. కాంట్రాక్టర్లకు అప్పచెప్పిన పనులు విధుల ప్రకారం నిర్వహించాలని. పనులను త్వరతగతిన పూర్తి చేసి గడువులోపు ప్రజలకు అందుబాటులోకితీసుకురావాలని అన్నారు. రోడ్లు, పేవర్ బ్లాగ్స్ తో ఉన్న ఫుట్పాత్లు ఎక్కడైతే బాలేవో అవన్నీ సరి చేయాలని. సరి చేసేటప్పుడు భవిష్యత్తులో ఎటువంటి సమస్య రాకుండా ఉండేటట్టు చూసుకోవాలని. నిర్మాణ పనులు చేసేటప్పుడు ఎక్కడా చెత్త వేయకుండా చూసుకోవాలని, పనుల అయిపోయిన తరవాత మెటీరియల్ తీసేసి పరిశుభ్రంగా ఉంచాలని. నగరాభివృద్దికి కాంట్రాక్టర్ల పాత్ర ఎక్కువ ఉంటుంది కాబట్టి, కాంట్రాక్టర్లు వాళ్లు పని చేయించుకునే పని వారితో సక్రమంగా, సకాలంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా నాణ్యత ప్రమాణాలతో చేయాలని కమిషనర్ అన్నారు.ఈ సమావేశంలో చీఫ్ ఇంజనీర్ యం.ప్రభాకర్ రావు పాల్గొన్నారు.

## జగనన్న పాలనలోనే అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలు

**గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి ఆర్.కె రోజా**



ప్రజాపాలన ప్రతినిధి : రాష్టంలో జగనన్న ప్రభుత్వంలోనే అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలు అమలు జరుగుతున్నాయని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసుల మరియు క్రీడా శాఖ మంత్రి ఆర్.కె.రోజా అన్నారు. వడమాలపేట మండలం పూడి గ్రామ సచివాలయం పరిధిలో కాయం, కాయంపేట లలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బుధవారం మంత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని పేద ప్రజలకు లబ్ది చేకూర్చాలనే లక్ష్యంతోనే రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు తీసుకొచ్చిందని వివరించారు. అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ఎలాంటి సిఫారసు లేకుండా సంక్షేమ పథకాలు అందుతున్నాయని చెప్పారు.ఈ సందర్భంగా సచివాలయం పరిధిలో ప్రతి ఇంటికి వెళ్లి స్థానికులను ఆప్యాయంగా పలకరించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా చేకూరిన లబ్దిని, పథకాల అమలులో ఎలాంటి లోటుపాట్లు లేక అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. స్థానికుల సమస్యలను అధికారులు ఎప్పటికప్పుడు తెలుసుకొని సత్వరమే పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వడమాలపేట ఎంపీపీ, వైస్ ఎంపీపీలు, సర్పంచ్లు, ఎంపీటీసీలు, సచివాలయం కన్వీనర్, మండల కన్వీనర్, స్టేట్ డైరెక్టర్లు, ఆలయ కమిటీ చైర్మన్లు, డైరెక్టర్లు, కో ఆప్షన్ సభ్యులు, మండల అధికారులు, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్ట వార్షికోత్సవ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు



మచిలీపట్నం: నవంబర్ 30, ప్రజాపాలన: మచిలీపట్నం బచ్చుపేటలో శ్రీ వెంకట శివ సాయి మందిరం లో విగ్రహ ప్రతిష్ట జరిగి నేటికీ మూడు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈరోజు స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. కార్తీక మాసం సందర్భంగా ఆలయంలో శివలింగాన్ని ప్రతిష్ట చేసి అభిషేకాలు నిర్వహించారు. ఈ ఆలయంలో ప్రతి గురువారం ఉదయం స్వామివారికి పాలాభిషేకం పూజలు మరియు సాయంత్రం పల్లకి సేవ యధావిధిగా జరుగుతుందని ఆలయ నిర్వాహకులు తెలియజేశారు. ఆలయ వ్యవస్థాపకులు బొబ్బా పణి కృష్ణ ప్రసాద్ గారు మూడు సంవత్సరాల క్రితం భక్తుల సహాయ సహకారాలతో ఈ గుడిని నిర్మించి విగ్రహాన్ని ప్రతిష్ట చేశారని ఆ రోజు నుంచి స్వామివారికి యధావిధిగా పూజలు అభిషేకాలు జరుగుతున్నాయని ప్రతి నెల రెండవ గురువారం నాడు స్వామి వారి సన్నిధిలో అన్నదాన కార్యక్రమం జరుగుతుందని తెలియజేశారు. ఈరోజు వార్షికోత్సవం సందర్భంగా భక్తులకు అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వేలాది మంది భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

## జగ్గంపేట నియోజకవర్గంలో జనసేన పార్టీ గెలిచిన వెంటనే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థకు రూపకల్పన చేస్తానన్న పాటంశెట్టి సూర్యచంద్ర



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి.:జగ్గంపేట నియోజకవర్గంలో జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆశీస్సులతో జనసేన పార్టీ ఇంచార్జ్ పాటంశెట్టి సూర్యచంద్ర ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న లిజనం కోసం జనసేన మహాయజ్ఞం 722వ రోజులోలి భాగంగా జగ్గంపేట మండలం రామవరం గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ జనసేన పార్టీని నియోజకవర్గంలో బలోపేతం చేస్తున్న ఇంచార్జ్ సూర్యచంద్ర. ఈ క్రమంలో గ్రామంలోని సగరపేట ప్రతి ఇంటికి తిరుగుతున్న తరుణంలో అక్కడ ప్రజలందరూ చెప్తున్న ఏకైక సమస్య మురుగునీటి సమస్య. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటూ ఫ్రై డే డ్రై డే అని కార్యక్రమాలకు పేర్లు పెట్టడం కాదని వాటిని ఆచరణలో పెట్టీ చుపాంచాలని అన్నారు. జనావాసాల మధ్య ఇంత దారుణంగా మురుగు నీరు పేరుకుపోవడం వలన దోమలు ఎక్కువగా వ్యాప్తి చెంది తద్వారా రకరకాల జబ్బులు వచ్చే అవకాశం ఉందని అన్నారు. అదేవిధంగా మంచినీటి కుళాయిలు యొక్క పైపు లైన్లు కూడా అదే డ్రైనేజీ మధ్యలోనుండి రావడం వలన పైపు లైనుకు ఏదైనా లీకేజీ ఉండడం వలన త్రాగు నీరు కూడా కలుషితం అయ్యి అనేక రకాల జబ్బులు వచ్చే అవకాశం కూడా ఉందని అన్నారు. జగ్గంపేట నియోజకవర్గంలో జనసేన పార్టీ గెలిచిన తర్వాత అతి కొద్ది సమయంలోనే ప్రతి గ్రామంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థకు రూపకల్పన చేసి ఎక్కడా కూడా మురుగు నీరు బయటకు కనిపించకుండా చేసి ప్రజల ఆరోగ్యాన్ని సంరక్షిస్తానని హామీ ఇచ్చారు.

## ఓటమి తర్వాత విజయం ఎంతో శక్తినిస్తుంది: హేమ చంద్రారెడ్డి

మచిలీపట్నం: నవంబర్ 30, ప్రజాపాలన : ఓటమి, సంక్షోభం,



సంఘర్షణ, నిర్లిప్తత ప్రతి మనిషి జీవితంలో నిర్విఘ్నంగా వస్తాయని, వాటిని అధిగమిస్తేనే విజయం సాధిస్తారని ఉన్నత విద్యా మండలి చైర్మన్ కే హేమచంద్ర రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం కృష్ణ యూనివర్సిటీ ప్రాంగణంలో నిర్వహించిన కృష్ణతరంగ్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ప్రపంచీకరణకు ప్రతి విషయాన్ని నేర్పేది విశ్వవిద్యాలయం అని విద్యార్థులు నిత్య కృషివలురై నిత్య తేజో వంతులై సంపూర్ణ మానవునిగా తయారు కావాలని పిలుపునిచ్చారు. ఆదిత్య గ్రూప్ అధినేత మాజీ ఎమ్మెల్యే మరియు ఎమ్మెల్సీ అయిన శేషారెడ్డి మాట్లాడుతూ అలసత్వాన్ని, అజ్ఞానాన్ని, క్షణికమైన ఆనందాలను, చెమటను చిందించి ధ్వంసం చేస్తే దేనినైనా కొత్తగా నిర్మించవచ్చు అన్నారు. కృష్ణ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ జ్ఞానమని మాట్లాడుతూ 2008వ సంవత్సరం నుండి కృష్ణ తరంగాలు జరుగుతున్నాయని, విద్యార్థులకు విద్యార్థులతో పాటు కల్చరల్ ఆక్టివిటీస్ కూడా అంతే ముఖ్యం అన్నారు. రెక్టార్ డి సూర్యచంద్రరావు మాట్లాడుతూ విద్యార్థులు ఐక్యత, సోదర భావం, స్నేహ తత్వం అలవాటు చేసుకోవాలన్నారు. రిజిస్టర్ పీ వీర బ్రహ్మచారి మాట్లాడుతూ మొత్తం 27 ఈవెంట్లకు గాను 139 కాలేజీల నుండి 500 రిజిస్ట్రేషన్లు వచ్చాయని విద్యార్థులు కో కర్రీ క్యూలర్ యాక్టివిటీస్ తో పాటు కోడింగ్ కూడా నేర్చుకుని ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో కృష్ణ యూనివర్సిటీ ప్రిన్సిపల్ సుందర కృష్ణ ఎగ్జిక్యూటివ్ నెంబర్ మరియు మైలవరం కాలేజీ ప్రిన్సిపల్ సుభాషిని, మాజీ మెంటర్ అంబుల దినేష్ పాల్గొనగా డాక్టర్ శ్రావణి వోట్ ఆఫ్ థాంక్స్ తెలిపారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలతో ఎంతో లబ్ధి చేకూరుతుంది..: లబ్ధిదారులు



మచిలీపట్నం: నవంబర్ 30, ప్రజాపాలన: పేద ప్రజల అభ్యున్నతికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ సంక్షేమ పథకాలు తమకు ఎంతో మేలును చేకూరుస్తున్నాయని పలువురు లబ్ధిదారులు అభిప్రాయపడ్డారు. గురువారం ఉదయం మచిలీపట్నం – విజయవాడ జాతీయ రహదారి పక్కన ఉన్న సుమ కన్వెన్షన్ హాల్లో ఏర్పాటు చేసిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ జస్టిస్ యస్.అబ్దుల్ నజీర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ తో పలువురు లబ్ధిదారులు కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా పొందు తున్న మేలును ముఖాముఖిగా పంచుకున్నారు. జీ.రమేష్ బాబు, రైతు, ఎన్.ఎన్ గొల్లపాలెం, మచిలీపట్నం మండలం:నేను చిన్న కారు రైతును. వ్యవసాయ రైతులకు అండగా నిలిచేందుకు దేశ ప్రధాని మోడీ గారు 2019లో ప్రవేశపెట్టిన పీఎం కిసాన్ సామ్మాన్ నిధి పథకం ద్వారా రూ.2వేల చొప్పున ఏటా మూడు విడతలుగా మొత్తం రూ.6 వేలు నేరుగా నా ఖాతాకు జమ అవుతూ వస్తున్నాయి. ఈ నగదును విత్తనాలు లేదా పురుగుమందులకు వాడుకుంటున్నాను. సమయానికి పురుగుమందులు వాడటం వల్ల పంట దిగుబడి కూడా పెరిగింది. ఈ విధంగా కేంద్ర ప్రభుత్వం చేస్తున్న మేలుకు రైతాంగం తరపున ప్రధానమంత్రి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. పంచకర్ల నరసింహారావు, వ్యవసాయ కూలీ, మల్లవోలు గ్రామం, గూడూరు మండలం: మా తాతలు, తండ్రుల కాలం నుంచి ఒంటి నిట్టాడు తాటాకు ఇంట్లో నివసించేవారం. ఆ ఇంట్లో ఉంటూ ఎండకు, వానకు, చలికి చాలా ఇబ్బంది పడుతూ ఉండేవాళ్ళం. ఏ మనిషికైనా కూడు, గూడు, గుడ్డ ఎంతో అవసరం. అలాంటి దుర్భర సమయంలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా నేను పక్కా ఇల్లు నిర్మించుకునేందుకు రూ.1.80 లక్షలు సబ్సిడీ పొందాను. ఇప్పుడు ఆ ఇంట్లో నా కుటుంబంతో కలిసి సంతోషంగా ఉంటున్నాను. నాకు ఇంత మేలు చేసిన ప్రధానమంత్రి మోడీ గారికి జీవితాంతం రుణపడి ఉంటాను. కీర్తిశాంతి, మాతృమూర్తి, భాస్కర పురం, మచిలీపట్నం మండలం: నేను గర్భవతిగా ఉన్న సమయంలో ప్రధానమంత్రి పోషణ్ అభియాన్ పథకం ద్వారా అంగన్వాడి కేంద్రం నుంచి పౌష్టికాహారాన్ని తీసుకున్నాను. పోషకాహార లోపం లేకపోవడం వల్ల మా పాప ఆరోగ్యంగా పుట్టింది. ఇప్పుడు తనకి మూడు సంవత్సరాలు. అంగన్వాడి కేంద్రంలో చదువుకోవడం వల్ల మా పాపకు కూడా ప్రతిరోజు పౌష్టికాహారం అందిస్తున్నారు. గర్భిణీ స్త్రీలు, పిల్లల పౌష్టికాహారంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టిన దేశ ప్రధాని మోడీ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

## సంక్షేమం అభివృద్ధికి చిరునామా ఏపీ: ఎం.పీ.పీ. వీరనారాయణ రెడ్డి



బ్రహ్మంగారిమఠం ప్రజా పాలన ప్రతినిధి: గురువారం బ్రహ్మంగారిమఠం తోట్లపల్లి సచివాలయం నందు వైఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బ్రహ్మంగారిమఠం మండల ఎంపీపీ వీరనారాయణరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనకు జగనన్న పాలనకు గల వ్యత్యాసాన్ని ప్రజలు గమనించాలని కోరారు,గతంలో ఎన్నడు లేని విధంగా అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని చెప్పారు, రాష్ట్రానికి సంక్షేమ పథకాలే శ్రీరామరక్ష అని అందుకు జగనన్నను మళ్లీ సీఎం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు, ప్రస్తుతం అమలవుతున్న సంక్షేమ పథకాల లబ్ధితో ప్రతి పేదవాని మొహంలో ఉన్న చిరునవ్వు శాశ్వతం కావాలంటే జగన్ మళ్ళీ రావాలని తేల్చి చెప్పారు, ఎన్నికల సమీపిస్తున్న కొద్ది ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ మోసపూరిత వాగ్దానాలను గుప్పిస్తుందని అన్నారు అందుకు పచ్చ మీడియా పనికట్టుకునే ప్రచారం చేస్తుందన్నారు గతంలో తాము చేసిన మంచిని చెప్పి ఓట్లు అడిగే స్థితిలో టిడిపి లేదని అందుకే అసత్య ప్రచారాలతో ప్రజల ముందుకు వస్తుందని ఆరోపించారు, అదే జగనన్న చేసిన అభివృద్ధి సంక్షేమాన్ని సంక్షేమ బోర్డులను గ్రామాలలో ఏర్పాటు చేశామని తెలిపారు, పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నత లక్ష్యంగా పనిచేస్తున్న జగనన్న మళ్లీ ముఖ్యమంత్రి గా గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఇందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు, ఈ కార్యక్రమంలో, జె సి ఎస్ మండల కన్వీనర్ రాజా నాయుడు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మల్లికార్జునరావు తోట్లపల్లి సర్పంచ్ రాయపురెడ్డి లక్ష్మీదేవి, ఎం.పీ.టీ.సీ ఓబుల్ రెడ్డి, మాజీ ఎం.పీ.టీ.సీ బాలయ్య, నాయకులు జోగయ్య, పాలరామిరెడ్డి, రామ్మోహన్ రెడ్డి, రాజగోపాల్ రెడ్డి, నాగిరెడ్డి ఆలివర్, గృహ సారథులు సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## వ్యాపార రంగాలలోకి వస్తున్న మాజీ సైనికులను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని కోరుతున్నా.....

**బాపట్ల జిల్లా మాజీ సైనికుల అధ్యక్షులు ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు**



బాపట్ల జిల్లా ప్రజపాలన నవంబర్ 30: బాపట్ల పట్టణం నరాలసెట్టివారిపాలెం కొత్త కోర్టు వెనక పెయింటర్స్ కాలనీ దగ్గరలో మాజీ సైనికుడు గంపాల వెంకట సుబ్బారెడ్డి తన సొంత నివాసంలో ఏర్పాటు చేసిన వెంకట శారీ హౌస్ లేడీస్ ఐటమ్స్ అనే నూతన షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమం లో పాల్గొని శుభాకాంక్షలు తెలియ జేసిన బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు మరియు ఎంపీటీసీ సభ్యులు తాండ్ర సాంబశివరావు. ఈ సందర్భంగా ఎంపీటీసీ తాండ్ర మాట్లాడుతూ స్వయం ఉపాధి కోసం మాజీ సైనికులు వ్యాపార రంగాలలో కి రావటం స్వాగతించ దగిన విషయం అని తెలియ జేశారు. దేశ రక్షణ లో సేవ చేసిన మాజీ సైనికులు నిజాయితీగా వ్యాపారం చేస్తారు కనుక ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని ఎంపీటీసీ తాండ్ర కోరారు. మహిళలకు సంబంధించిన ప్రతి వస్తువు సరసమైన ధరలలో అందుబాటులో ఉంటాయి కనుక బాపట్ల పట్టణం మరియు పరిసర ప్రాంతాల ప్రజలు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని తెలియ జేశారు. కార్యక్రమంలో మాజీ సైనికుడు జెడ్పీటీసీ పిట్లా వేణుగోపాల్ రెడ్డి, అసోసియేషన్ ఉపాధ్యక్షులు పుట్టా ఆది శేష రెడ్డి, సీనియర్ మాజీ సైనికులు సుంకర శేషగిరి రావు, అసోసియేషన్ సలహాదారులు అల్లావుద్దీన్, చంద్ర మోహన్, %జష్ట్రజ% కృష్ణా రావు, కే ఆంజనేయులు, షేక్ కరీముల్ల, డి వెంకటేశ్వర్లు, పసుపులేటి ప్రసాద్, తాండవయ్య, అక్కల తిరుపతమ్మ, అడే రాఘవా దేవి, దాసరి ఝాన్సి చంద్ర శేకర్ తదితర మాజీ సైనికులు మరియు కుటుంబ సభ్యులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

## మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్‌ను, చీరాల ఎమ్మెల్యేగా వెంకటేష్ ను గెలిపించుకోవాలి

**మున్సిపల్ కౌన్సిలర్ మించాల సాంబశివరావు, జెసిఎస్ ఇంచార్జ్ రామకృష్ణ ప్రసాద్**



చీరాల, నవంబర్ 30, ప్రజాపాలన : మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్ ను, చీరాల ఎమ్మెల్యేగా వెంకటేష్ ను గెలిపించుకోవాలని, మున్సిపల్ కౌన్సిలర్ మించాల సాంబశివరావు, జెసిఎస్ ఇంచార్జ్ రామకృష్ణ ప్రసాద్ లు పిలుపునిచ్చారు. చీరాల నియోజకవర్గ శాసనసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి, వైఎస్ఆర్సీపీ చీరాల నియోజకవర్గ ఇంఛార్జి కరణం వెంకటేశ్ బాబు ల ఆదేశాల మేరకు, చీరాల మున్సిపల్ పరిధిలోని, 19వ వార్డు కౌన్సిలర్ మించాల సాంబశివరావు, 15వ వార్డు కౌన్సిలర్ దాసరి శారదరామకృష్ణ ల ఆధ్వర్యంలో, సచివాలయ పరిధిలో, రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు, నిర్వహించిన ఆంధ్రప్రదేశ్‌కి జగనన్న ఎందుకు కావాలంటే అనే కార్యక్రమానికి, విశేష స్పందన లభించింది. ఇప్పటి వరకు సచివాలయ పరిధిలో, ప్రజలకు అందిన సంక్షేమ పథకాల డిస్ ప్లే బోర్డును ఆవిష్కరించి అనంతరం, సచివాలయపరిధిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కౌన్సిలర్ మించాల సాంబశివరావు మాట్లాడుతూ, 19వ వార్డు గొల్లపాలెం 2 సచివాలయం పరిధిలో, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ద్వారా, మొత్తంగా 14కోట్ల 56లక్షల 40వేల 761రూపాయలు(రు.14,56,40,761/–లు) లబ్ధిదారులకు నేరుగా అందించారన్నారు. ఇదంతా కేవలం ముఖ్యమంత్రి జగనన్న వల్లే సాధ్యమైందని, మరోసారి మన ముఖ్యమంత్రిగా జగనన్ననే గెలిపించుకోవాలని, చీరాలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కరణం వెంకటేష్ బాబుని, ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. అలానే 15వ వార్డు గొల్లపాలెం 1 సచివాలయం పరిధిలో, సంక్షేమ పథకాల ద్వారా, మొత్తంగా 9 కోట్ల 84 లక్షల 35వేల 606రూపాయలు (రు.9,84,35,606/–లు) లబ్ధిదారులకు నేరుగా అందించారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ బొనిగల జైసన్ బాబు, అర్బన్ ఫైనాన్స్‌కార్పొరేషన్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, వైసిపి పట్టణ అధ్యక్షులు కోండ్రు బాబ్జి, గుంటూరు మాధవరావు లు, జేసీఎస్ పట్టణ 1ఇంచార్జ్ కోలా శివకృష్ణ, జేసీఎస్ పట్టణ 2 ఇంచార్జ్ దాసరి రామకృష్ణ ప్రసాద్, జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షులు చీమకుర్తి బాలకృష్ణ, జిల్లా ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు సల్లూరి అనిల్, కౌన్సిలర్లు చుక్క నాగలక్ష్మి, గుంటూరు ప్రభాకరరావు, మల్లెల లలితారాజశేఖర్, గోలి జగదీష్, ఇన్చార్జులు కళ్యాణం విజయ్ ప్రకాష్, చిలుకోటి శ్రీనివాసరావు, షేక్ సుభాని, మామిడాల సుబ్బారావు, డొక్కా ప్రవీణ్, షేక్ రియాజ్, మున్సిపల్ డి.ఈ.ఏసయ్య, సచివాలయ సెక్రటరీలు, సచివాలయ సిబ్బం ది, నాయకులు, అధికారులు వాలంటీర్లు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# జగ్గంపేటలో మూడవరోజుబాబు షూరిటీ.. భవిష్యత్తు గ్యారంటీ మహిళా చైతన్య రథయాత్ర



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి: జగ్గంపేట నియోజకవర్గం హెడ్ క్వార్టర్ జగ్గంపేట గ్రామంలో మూడవరోజు గేద్ద పేట రామ కోవెల వద్ద నుండి ప్రారంభమైన భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా జరిగిన మహాశక్తి చైతన్య రథయాత్ర కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా హాజరై మహిళలతో కలిసి ఇంటింటికి బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కరపత్రాలను పంపిణీ చేశారు. క్లస్టర్ ఇంచార్జ్ జీను మణిబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ మహాశక్తి కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, జగ్గంపేట మండల టిడిపి అధ్యక్షుడు మారిశెట్టి భద్రం, మహిళలు అధిక సంఖ్యలో ఇంటింటికి తిరుగుతూ మహాశక్తి పథకాలను విరించడం జరిగింది. ఈసందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల భవిష్యత్తును అంధకారంలో నెట్టి వైసిపి పరిపాలన సాగిస్తుందని యువతకు ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని యువతను మోసం చేసిందని మధ్యతరగతి వారిని విద్యుత్, పెట్రోల్ డీజిల్ ధరలు, గ్యాస్, నిత్యవసర వస్తువుల పెంచి వారి బతుకులలోచీకటి నింపింది అన్నారు. ఈ రాష్ట్ర భవిష్యత్తుకు మహిళా సాధికారతలో భాగంగా ఆడబిడ్డ నిధి కింద 18 ఏళ్లు నిండిన ప్రతి ఆడపిల్ల మొదలుకొని 59 ఏండ్లు వచ్చేవరకు నెలకు 1500 రూపాయలు వారి ఖాతాలో జమ చెయ్యడానికి సంసిద్ధం అవుతుందన్నారు. జగన్ అధికారంలోకి రాకముందు అమ్మఒడి ఇద్దరు పిల్లలకు ఇస్తానని ఆ తరువాత మాట మార్చి ఒక్కరికి ఇచ్చినట్టు కాకుండా ఇంటిలో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం పేరుతో ప్రతి ఏటా బిడ్డకు 15000 చొప్పున సదరు తల్లి ఖాతాలోకి వెయ్యడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పోతుల మోహనరావు, కొత్త కొండబాబు, పాండ్రంగి రాంబాబు, అడబాల వెంకటేశ్వరరావు, జంపన సీతారామచంద్ర వర్మ, దాపర్థి సీతారామయ్య, నాండ్ల చిరంజీవి, వేములకొండ జోగారావు, కురుమల్ల నాగేశ్వరరావు, , దేగల సత్తిబాబు, సాంబత్తుల చంద్రశేఖర్, నేదురి గణేష్, కోడూరి రమేష్, కింగం రామకృష్ణ, కొండ్రోతు శ్రీను, కొండ్రోతు సూర్యకిరణ్, మారిశెట్టి గంగ, సంగిరెడ్డి రమేష్, నల్లమాటి ఆనంద్, ఎండి కాజా, మారిశెట్టి గంగ హరి గోపాల్, ముక్క పాలు బాబు, తాండ్రోతు నూకరాజు, కోడూరి రమేష్, తుమ్మల కిషోర్, బద్ది సురేష్, కొండ్రోతు సుబ్బారావు, ప్రేమ స్వరూప్ బుజ్జి, కోరాడ ప్రసాద్, ఎంపీటీసీ జడ్పీటీసీ ఏదురి రాఘవ కోట సత్యవతి, పోలినాటి ధర్మానందకుమారి, నకిరెడ్డి సూర్యవతి,గుమ్మల్లఅనంతలక్ష్మి,,, గెద్దాడ సత్యవేణి, గొల్లపల్లి శ్రీదేవి, గుండుపల్లి సుజాత, తిప్పన సత్యవతి, గొల్లవిల్లి వరలక్ష్మి, ,అధిక సంఖ్యలో మహిళా కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
సంపాదకీయం
శుక్రవారం 01, డిసెంబరు 2023

# ఆక్రమణలే, ఆదుకున్నది లేదు!

వక్ఫ్ అనేది సమాజశ్రేయస్సు కోసం స్వచ్ఛందంగా ఆస్తిని విరాళంగా ఇచ్చేయడం. అలా ఇచ్చేశాక దాతకు ఆ ఆస్తిలో ఎలాంటి హక్కు గాని, వారసత్వ పరంపరాధికారాలు గాని వుండవు. ఆ ఆస్తిపైన యాజమాన్యహక్కు సర్వోన్నతుడైన అల్లాకు చెందుతుంది. ఆ ఆస్తిని అజమాయిషీ చేసేవాడు కేవలం ట్రస్టీ. ఆధ్యాత్మిక కార్యం అయిన వక్ఫ్ ద్వారా సాధించాల్సిన సామాజిక ప్రయోజనాలకోసం, వక్ఫ్ అజమాయిషీ సజావుగా సాగడానికి భారతదేశ పార్లమెంటు వక్ఫ్ చట్టాన్ని 1954లో ఆమోదించింది. 1985లో సమగ్రచట్టాన్ని ఆమోదించారు, తదుపరి కొన్ని సవరణలూ చేశారు. కేంద్ర మైనారిటీ సంక్షేమ మంత్రిత్వశాఖ ఫిబ్రవరి 2, 2023వ తేదీన లోక్‌సభకు తెలియచేసిన సమాధానం ప్రకారం 2022 డిసెంబరు వరకు వక్ఫ్‌కు చెందిన 8,66,646 స్థిరాస్తులూ, వాటి గ్రాఫిక్ నమూనాలు 3,53,850 భారత వక్ఫ్ ఆస్తుల పాలనా విధానం పోర్టల్లో వుంచారు. వక్ఫ్ ఆస్తుల దురాక్రమణను నిరోధించడానికి వీలుగా ఆయా రాష్ట్రాల వక్ఫ్ బోర్డులు ఈ పోర్టల్‌కు వివరాలు సమకూర్చుతాయి. ఇందులో, టోలీ మసీదులాంటి ముఖ్యమైన సాంస్కృతిక కట్టడం ఆస్తి సున్నా ఎకరాలుగా నమోదై వుంది. టోలీ మసీదు వక్ఫ్ ఐ.డి. TSHY1096 కాగా ఆ మసీదు ఆస్తికి WAMSI ఐ.డి. MQ%001 (అనగా టోలీ మసీదు ఆవరణలోని రెండు సమాధులు, పాత మసీదు కట్టడం ఇవి మాత్రమే). 2014–15 ఆర్థిక సంవత్సరానికి గాను బకాయిలు రూ. 29,025/–గా, 2015–16 బకాయిలు రూ. 84,021/–గా నమోదై వున్నాయి. 2016 తర్వాత మరింకే అదనపు వివరాలు లేవు. టోలీ మసీదు వక్ఫ్ ఆస్తులకు సంబంధించి ఏడు కేసులు దాఖలై వున్నాయి. మహబూబ్ ప్రయిడ్ ప్యాలెస్, క్రౌన్ ప్యాలెస్ ఆక్రమణ కేసులు హైకోర్టు వెబ్‌సైట్ సూచిస్తున్నదాని ప్రకారం 2015 నుంచి పెండింగులో వున్నాయి. అదేవిధంగా వక్ఫ్ ఐ.డి. TSHY2888 (స్మశాన వాటిక మరియు దర్గా –జేమ్స్ స్ట్రీట్‌లోని మల్గీ నెం. 2–2–150 పక్కన) సూచిక గమనిస్తే, 24 షాపులుండగా వైశాల్యం మాత్రం సున్నా చదరపు గజాలుగా మొత్తం షాపులకు చూపుతోంది. ఆర్థిక వివరాలు లేవు. తెలంగాణ వక్ఫ్ పోర్టల్ ప్రకారం 33,929 వక్ఫ్ ఆస్తులుండగా వాటి వైశాల్యం మొత్తం 77,483.07 ఎకరాలు. వాటిలో 57,423.91 ఎకరాలు అంటే, యావత్తు తెలంగాణా వక్ఫ్ భూముల విస్తీర్ణంలో 74 శాతం దురాక్రమణలకు గురైంది. ఆ దురాక్రమణదారులు ఎవరనేదిగాని, వారిపైన ఏ చర్యలు తీసుకున్నారనేదిగాని, వక్ఫ్ ట్రిబ్యునల్లోనూ, న్యాయస్థానాల్లోనూ, పోలీసు ఠాణాల్లోనూ ఎన్ని కేసులు నమోదై వున్నాయనేదిగాని వివరాలు లేవు. ఇప్పటికీ పది జిల్లాలవారిగానే వివరాలు సూచిస్తోంది. ఆశ్చర్యకరమైన అంశం ఏమిటంటే, తెలంగాణ ప్రభుత్వ సంస్థ అయిన రాష్ట్ర వక్ఫ్ బోర్డుకు కాపీరైటు హక్కున్న ఈ వెబ్‌సైటు ఒక డిస్‌క్లెమర్ (షరా) కూడా విధిస్తున్నది. వక్ఫ్ బోర్డు వెబ్‌సైటు ఇస్తున్న వివరాలు సమాచారం నిమిత్తం తప్ప, సరైనవనే భరోసా లేదట. వక్ఫ్ బోర్డ్ కార్యకలాపాల గురించిన సమాచారం 2015–16 సంవత్సరాలకు సంబంధించినది మాత్రమే వుంది. వెబ్‌సైటు అప్‌డేటుకు నోచుకోలేదు. తెలంగాణ వక్ఫ్ ఆస్తుల దయనీయతకు హజ్ హౌస్ పక్కనే అసంపూర్తిగా వుండిపోయిన అనేక అంతస్తుల భవంతి బలమైన ఉదాహరణ. నిరుపేద విద్యార్థులు చదువుకోవడానికి అనువుగా ప్రభుత్వ పాఠశాలగాని, కళాశాలగాని కావలసింది పోయి ఆ భవంతిని శిథిలాల దిబ్బగా మారిపోయేలా చేస్తున్నారు. అసెంబ్లీకి ఎదురుగానే వున్న ఈ వక్ఫ్ ఆస్తి ఆశయాలుగా విద్యాబోధనగానీ, నిరుపేదల అభ్యున్నతిగానీ జరగకపోవడం శోచనీయం. వక్ఫ్ భూమిని కమర్షియల్ ఆస్తిగా మార్చి వచ్చే ఆదాయాన్ని వక్ఫ్ బోర్డ్ మనుగడకు వినియోగిస్తారని సాగుతున్న ప్రచారానికి ధార్మికతగానీ, చట్టబద్ధతగానీ లేవు. స్థలాన్ని 'అభివృద్ధి' చేయడం అనేది మైనారిటీల సాంఘిక ప్రయోజనం కానేరదు. ఈ 'అభివృద్ధి' అనే మాటకు అర్థం వ్యాపారభవనాల నిర్మాణం. వాటి ప్రయోజనాలు నేరుగా రియల్ ఎస్టేట్ రంగానికీ, కమర్షియల్ అద్దెదారులకూ పోతాయి. నిజమైన హక్కుదారులు నిరుపేదలు. వారి ప్రాథమిక అవసరాలు తీర్చాలి. సమాచార హక్కు చట్టం, 2005 కింద స్వీయ ప్రకటనగా వెబ్‌సైటులో వుంచాల్సిన వక్ఫ్ బోర్డ్ ఛైర్మన్, సభ్యులు, వారి వివరాలు, జీతాలు, వ్యయాలు, బోర్డ్ తీర్మానాలు, సమావేశాల అజెండాలు అందులో కనబడవు. అదేవిధంగా తెలంగాణ ముఖ్యమంత్రి ఇఫ్తార్ విందులకుగాను వెదజల్లుతున్న నిధులు మైనారిటీ సంక్షేమనిధినుంచే వస్తున్నా వాటి వివరాలు వక్ఫ్ వెబ్‌సైటులోగానీ, మైనారిటీ సంక్షేమశాఖ వెబ్‌సైటులో గానీ కనిపించవు. అజ్మీర్ దర్గాకు ముఖ్యమంత్రి సమర్పించుకునే చాదర్ తీసుకెళ్ళే వక్ఫ్ బోర్డ్ సభ్యుల రాకపోకల ఖర్చులు, వాటి బడ్జెట్ వివరాలు వక్ఫ్ వెబ్‌సైటులో చూపించవు. హజ్‌హౌస్ లోని వక్ఫ్ కార్యాలయంలో వక్ఫ్ రికార్డుల్ని భద్రపరిచే గది 2017 నుంచి ఏ చట్టం కింద తాళం వేసివున్నదో తెలీదు. వక్ఫ్ చట్టం ప్రకారం ప్రస్తుత తెలంగాణ వక్ఫ్ బోర్డు చెల్లదు. దర్గాల్లో రుసుములు తదితర ఛార్జీల వసూలు హక్కుల్ని కాంట్రాక్టర్లకు అప్పగించే పద్ధతికి చట్టబద్ధత లేదు. వక్ఫ్ ఆస్తుల కేసులు వక్ఫ్ చట్టం కింద వక్ఫ్ ట్రిబ్యునల్ పరిష్కరిస్తుంది. అప్పీలులో మాత్రమే హైకోర్టు ఈ కేసుల్ని పరిశీలిస్తుంది. హైదరాబాదు సిటీ సివిల్ కోర్టు కేసుల్ని అనుదినం కోర్టువారీగా, కేసువారీగా కోర్టు వెబ్‌సైటులో చూపిస్తుండగా, వక్ఫ్ ట్రిబ్యునల్ కేసులు మాత్రం వెబ్‌సైటు చూపదు. రిజిస్ట్రారువారు ఈ విషయం గమనించి వెంటనే వక్ఫ్ ట్రిబ్యునల్ కేసుల కాజ్ లిస్టుని, కేసు ప్రస్తుత స్థితిని వెబ్‌సైటులో చూపడం ప్రారంభించాలి. వక్ఫ్ ట్రిబ్యునల్ న్యాయమూర్తుల, సభ్యుల వివరాలను కూడా అదేవిధంగా ప్రదర్శించాలి. విద్యావ్యాప్తికీ, ఆరోగ్య సంరక్షణకూ, గృహనిర్మాణానికీ ఉపయోగించవలసిన వక్ఫ్ ఆస్తులు దురాక్రమణకు గురి కావడమో, నిరుపయోగంగా పడుండి దురాక్రమణదారుల కళ్ళబడడమో జరుగుతోంది. సంఘంలో సామాజికంగానూ, ఆర్థికంగానూ వెనుకబడి, ఎవరి జీవితాలైతే ప్రభావితం కావలసి వున్నాయో, అలాంటివారి జీవితాలపై ఎన్ని వేల ఎకరాల వక్ఫ్ ఆస్తులున్నా ఎలాంటి ప్రభావం చూపలేకపోవడం అన్యాయం.

**సామాజిక దృక్పథంతో మీరు రాసే రచనలు**
editor. prajapalana@gmail.com
**మెయిల్ కు పంపించినచో ప్రజా పాలన**
**దినపత్రికలో ప్రచురించబడును**

# వర్ధమాన దేశాల వాణిగా జి20




మన ఏకైక భూగోళం కోసం తక్షణ, శాశ్వత, సమాన మార్పుకై సమగ్ర లక్ష్యాలను నిర్దేశించుకున్నాం. 'సార్వజనీనత, ఆకాంక్షాత్మకత, కార్యాచరణాత్మకత, నిర్ణయాత్మతకత' అనే నాలుగు మాటలు జి20 అధ్యక్ష బాధ్యతల నిర్వహణలో భారత్ విధానాన్ని సుస్పష్టంగా నిర్వచించాయి. సభ్యదేశాలన్నీ ఏకగ్రీవంగా ఆమోదించిన 'దేశాధినేతల న్యూఢిల్లీ సంయుక్త ప్రకటన' ఈ సూత్రాల అమలులో మన నిబద్ధతను ప్రస్ఫుటం చేసింది. భారతదేశం జి20 అధ్యక్ష బాధ్యతలు చేపట్టి నేటితో 365 రోజులు పూర్తయ్యాయి. 'వసుధైవ కుటుంబకం' ...అంటే 'ఒకే భూమి ఒకే కుటుంబం ఒకే భవిష్యత్తు' స్ఫూర్తిని చాటేలా పునరంకితమవుతూ, పునరుజ్జీవనానికి బీజం వేసిన క్షణమది. గత ఏడాది మనం ఈ బాధ్యత స్వీకరించే నాటికి యావత్ ప్రపంచం బహుముఖ సవాళ్లతో సతమతం అవుతోంది. ఆ వేరకు క్షీణిస్తున్న బహుపాక్షికత నడుమ కొవిడ్%--%19 మహమ్మారి దుష్ప్రభావం నుంచి కోలుకోవడం, నానాటికీ పెరుగుతున్న వాతావరణ మార్పు సమస్యలు, ఆర్థిక అస్థిరత, వర్ధమాన దేశాల్లో రుణభారం తదితరాలన్నీ చోటు చేసుకున్నాయి. అలాగే ఘర్షణలు, వివాదాలు, స్పర్థాత్మకతల మధ్య ప్రగతి సంబంధిత సహకార భావన దెబ్బతిని, పురోగమనం కుంటుపడింది. ఈ నేపథ్యంలో జి20 నాయకత్వ బాధ్యతలు స్వీకరించిన భారతదేశం ఆనాటి దుస్థితి నుంచి ప్రపంచాన్ని గట్టెక్కించి, ప్రత్యామ్నాయం చూపాలని నిశ్చయించుకుంది. ఇందులో భాగంగా జీడీపీ కేంద్రక ప్రగతి నుంచి మానవ–కేంద్రక పురోగమనంవైపు మళ్లాల్సిన అవసరాన్ని స్పష్టం చేసింది. మనమధ్య చీలికలను సృష్టిస్తున్న కారణాన్ని కాకుండా మనల్ని ఏది ఏకం చేయగలదో దానిగురించి గుర్తుచేయడం లక్ష్యంగా నిర్దేశించుకుంది. దీంతో అంతర్జాతీయ చర్చలు అంతిమంగా పరిణామశీల స్వభావాన్ని సంతరించుకున్నాయి. కొందరి స్వార్థానికి కాకుండా సకల మానవాళి ఆకాంక్షలు, ప్రయోజనాలకు పెద్దపీట వేయడం అనివార్యమయింది. అయితే, ఇందుకు ముఖ్యంగా చేయాల్సిందల్లా బహుపాక్షికతలో మూలాల నుంచి సంస్కరణలు తేవడం. 'సార్వజనీనత, ఆకాంక్షాత్మకత, కార్యాచరణాత్మకత, నిర్ణయాత్మతకత' అనే నాలుగు పదాలు జి20 అధ్యక్ష బాధ్యతల నిర్వహణలో మన విధానవేమిటో సుస్పష్టంగా నిర్వచించాయి. అటుపైన జి20 సభ్యదేశాలన్నీ ఏకగ్రీవంగా ఆమోదించిన 'దేశాధినేతల న్యూఢిల్లీ సంయుక్త ప్రకటన' (ఎన్డీఎల్డీ) ఈ సూత్రాల అమలులో మన నిబద్ధతను ప్రస్ఫుటం చేసింది. సార్వజనీనత అన్నది మన అధ్యక్ష పదవికి ఆత్మవంటిది. దీనికి అనుగుణంగా ఆఫ్రికా సమాఖ్య (ఎయు)కు జి20లో శాశ్వత సభ్యత్వం కల్పించడం ద్వారా 55 ఆఫ్రికా దేశాలను ఈ వేదిక మీదకు తీసుకువచ్చాం. దీంతో ప్రపంచ జనాభాలో 80 శాతానికి ప్రాతినిధ్యం వహించే విధంగా జి20 విస్తరించింది. తద్వారా అంతర్జాతీయ సవాళ్లు–అవకాశాలపై మరింత సమగ్ర చర్చలను ఈ క్రియాశీల వైఖరి ప్రోత్సహించింది. ఇక 'దక్షిణార్ధ గోళం దేశాల గళం' పేరిట భారతదేశం తొలిసారి రెండు దఫాలుగా నిర్వహించిన శిఖరాగ్ర సదస్సు బహుపాక్షికత నవోదయానికి శుభారంభం పలికింది. ఆ విధంగా దక్షిణార్ధ గోళ దేశాల సమస్యలను భారతదేశం అంతర్జాతీయ చర్చల ప్రధాన స్రవంతిలోకి తెచ్చింది. తద్వారా ప్రపంచ ప్రగతికి మార్గ ప్రణాళికలో వర్ధమాన దేశాలు తమవంతు ప్రాతినిధ్యం వహించే కొత్త శకానికి నాంది పలికింది. సార్వజనీనత అన్నది భారత దేశీయ విధాన ఉత్తేజాన్ని జి20కి వ్యాపింపజేసింది. ఆ వేరకు ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యానికి తగినట్లుగా జి20కి భారత నాయకత్వం ప్రజాధ్యక్షతగా రూపొందింది. ఈ వేరకు 'ప్రజా భాగస్వామ్యం' కింద నిర్వహించిన అనేక కార్యక్రమాల ద్వారా 140 కోట్ల మంది పౌరులకు జి20 చేరువైంది. ఇందులో అన్ని రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాలకూ భాగస్వామ్యం ఇవ్వబడింది. అలాగే జి20 నిర్దేశాలకు అనువుగా వాస్తవిక అంశాలపై అంతర్జాతీయ దృష్టిని విస్తృత ప్రగతి లక్ష్యాల వైపు మళ్లించేలా భారత్ బాధ్యత వహించింది. ప్రపంచం సాధించాల్సిన లక్ష్యాలపై 2030 నాటి గడువుకు నేడు మనం అత్యంత కీలకమైన మధ్యకాలంలో ఉన్నాం. అందువల్ల 2023కు సంబంధించి జి20 కార్యాచరణ ప్రణాళికను భారత్ రూపొందించింది. ఇది సుస్థిర అభివృద్ధి లక్ష్యాల (ఎస్డీజీ)ను వేగవంతం చేయడంతోపాటు ఆరోగ్యం, విద్య, జెండర్ సమానత్వం, పర్యావరణ సమతౌల్యం, పరస్పర అనుసంధానిత సమస్యల పరిష్కారం కోసం విస్తృత కార్యాచరణ ఆధారిత విధానం వగైరాలను సూచించింది. ఈ ప్రగతి ప్రణాళిక పురోగమనానికి జనహిత మౌలిక సదుపాయాలు (డిపిఐ) అత్యంత కీలకం. ఆ మేరకు 'ఆధార్, యుపిఐ, డిజిలాకర్' వంటి డిజిటల్ ఆవిష్కరణల విప్లవాత్మక ప్రభావాన్ని ప్రత్యక్షంగా చూసిన భారత్ తనవంతుగా నిర్ణయాత్మక సిఫారసులు చేసింది. జి20 ద్వారా మనం జనహిత మౌలిక సదుపాయాల భాండాగారం ఏర్పాటును విజయవంతంగా పూర్తి చేశాం. దీన్ని ప్రపంచ సాంకేతిక సహకారంలో గణనీయ పురోగమనంగా పేర్కొనవచ్చు. మన ఏకైక భూగోళం కోసం తక్షణ, శాశ్వత, సమాన మార్పు సృష్టి లక్ష్యంగా మనం ప్రతిష్ఠాత్మక, సమగ్రమైన లక్ష్యాలను అనుసరిస్తున్నాం. భూగోళ పరిరక్షణ, పేదరిక నిర్మూలన నడుమ మన ఎంపికకు ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనడం ఎలాగో 'ఎన్డీఎల్డీ' నిర్దేశిత 'హరిత ప్రగతి ఒప్పందం' వివరిస్తుంది. పరస్పర పూరకాలైన ఉపాధి–పర్యావరణ వ్యవస్థలు, వాతావరణ స్పృహతో వినియోగం, భూగోళ హిత ఉత్పాదనకు తగిన ప్రణాళికను సూచిస్తుంది. ఇక 2030 నాటికి ప్రపంచ పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని ప్రతిష్ఠాత్మక రీతిలో మూడు రెట్లు పెంచాలని కూడా జి20 తీర్మానం పిలుపునిచ్చింది. మరోవైపు ప్రపంచ జీవఇంధన కూటమి ఏర్పాటు, హరిత ఉదజని కోసం సమష్టి కృషి, పరిశుభ్ర, హరిత ప్రపంచ నిర్మాణంపై జి20 ఆదర్శాలు కాదనలేని నిజాలు. భారత్ అనాదిగా అనుసరిస్తున్న విలువలు ఇవే. అలాగే 'సుస్థిర జీవనం కోసం జీవనశైలి' (లైఫ్) వంటివాటిద్వారా ప్రపంచం మన ప్రాచీన అనుసరణీయ సంప్రదాయాల ద్వారా ప్రయోజనం పొందవచ్చు. ఉత్తరార్ధ గోళ దేశాల నుంచి గణనీయ ఆర్థిక సహాయంతోపాటు సాంకేతిక చేయూతను కోరడం ద్వారా వాతావరణ న్యాయం–సమానత్వం విషయంలో మన నిబద్ధతను కూడా 'ఎన్డీఎల్డీ' నొక్కి చెప్పింది. కాగా, అభివృద్ధికి ఆర్థిక చేయూత పరిమాణంలో తొలిసారిగా ఆశించన మేర రెట్టింపు పెరుగుదల నమోదైంది. ఆ మేరకు ఈ సాయం బిలియన్ల స్థాయి నుంచి ట్రిలియన్ల స్థాయికి చేరింది. ఈ నేపథ్యంలో వర్ధమాన దేశాలు 2030 సంవత్సరం నాటికి తమ దేశీయ ప్రగతి లక్ష్యాల (ఎన్డీసీ)ను సాధించడానికి 5.9 ట్రిలియన్ డాలర్లు అవసరమని జి20 అంగీకరించింది. భారీ స్థాయిలో నిధుల సమీకరణ అవసరం దృష్ట్యా మెరుగైన, విస్తృత, ప్రభావశీల బహుపాక్షిక అభివృద్ధి బ్యాంకుల ప్రాముఖ్యాన్ని కూడా జి20 సుస్పష్టం చేసింది. దేశాధినేతల న్యూఢిల్లీ సంయుక్త ప్రకటన జెండర్ సమానత్వానికీ పెద్దపీట వేసింది. ఆ మేరకు ఇది వచ్చే ఏడాదికల్లా మహిళా సాధికారతపై ప్రత్యేక కార్యాచరణ బృందం ఏర్పాటు అవసరాన్ని నొక్కిచెప్పింది. భారత మహిళా రిజర్వేషన్ బిల్లు–2023తో పార్లమెంటు, రాష్ట్ర శాసనసభలలో మూడింట ఒక వంతు స్థానాలను మహిళలకు కేటాయించడం ద్వారా మహిళా చోదక ప్రగతిపై భారత్ నిబద్ధతను జి20 ప్రతిబింబించింది. విధానపరమైన సమన్వయం, విశ్వసనీయ వాణిజ్యం, వాతావరణ మార్పు నిరోధక కార్యాచరణపై దృష్టి సారిస్తూ ఈ కీలక ప్రాధాన్యాలన్నిటా పరస్పర సహకార స్ఫూర్తిని 'ఎన్డీఎల్డీ' చాటిచెప్పింది. మన అధ్యక్షత సమయంలో జి20 ద్వారా 87 నిర్ణయాలు తీసుకోవడంతోపాటు 118 పత్రాలకు ఆమోదం సాధించడం గర్వించదగిన అంశం. మునుపటితో పోలిస్తే ఇదెంతో గణనీయమైన పెరుగుదల. మన జి20 అధ్యక్షత సమయంలో భౌగోళిక–రాజకీయాంశాలు, ఆర్థికవృద్ధి–ప్రగతిపై వాటి ప్రభావం వగైరాలపైనా చర్చలకు భారత్ నాయకత్వం వహించింది. ఉగ్రవాదం, విచక్షణ రహితంగా పౌరుల ప్రాణాలు తీయడం ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదని స్పష్టం చేసింది.

అంతేకాకుండా ఉగ్రవాదాన్ని తుదముట్టించడమనే విధానంతోనే ఈ బెడదను నిర్మూలించడం సాధ్యమని స్పష్టం చేసింది. మనం శత్రుత్వం స్థానంలో మానవత్వాన్ని స్వీకరించాలి. ఆ మేరకు ఇది యుద్ధ యుగం కాదనే వాస్తవాన్ని పునరుద్ఘాటించాలి. జి20 అధ్యక్ష బాధ్యతల సమయంలో భారత్ అసాధారణ విజయాలు సాధించడం నాకెంతో సంతోషం కలిగిస్తోంది. ఇది బహుపాక్షికతను పునరుజ్జీవింపజేసింది. దక్షిణార్ధ గోళ దేశాల గళాన్ని మరింతగా వినిపించింది. ప్రగతి సాధనకు ప్రాముఖ్యమిచ్చింది.. అన్ని రంగాల్లోనూ మహిళా సాధికారత కోసం పోరాడింది. ఈ నేపథ్యంలో భూగోళం పచ్చగా పరిఢవిల్లడంతోపాటు ప్రపంచ శాంతి–శ్రేయస్సు దిశగా ఇప్పటివరకూ మనం సమష్టిగా చేసిన కృషి భవిష్యత్తులోనూ కొనసాగుతుందని విశ్వసిస్తూ జి20 అధ్యక్ష బాధ్యతలను బ్రెజిల్ దేశానికి అప్పగిస్తున్నాం.

## కన్నీటి ప్రపంచం..

తల్లిగా, సోదరిగా, జీవిత భాగస్వామిగా అడుగడుగునా అండగా.. తోడుగా.. నీడగా ఉండే మహిళ కన్నీరుపెడుతోంది. అక్కడ.. ఇక్కడ అని కాదు ప్రపంచమంతా ఇదే కథ.. ఇదే వ్యథ ప్రతి ముగ్గురిలో ఒక మహిళ హింసకు గురవుతుండగా, ప్రతి 11 నిమిషాలకు ఒక స్త్రీ దారుణ హత్యకు గురవుతోందన్న ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్ఒ) తాజా నివేదిక ఆవేదనగొల్పుతోంది. నేటి ఆధునిక పరిస్థితుల్లోనూ%శా% ఆలోచనలు ఇంకా పాతాళంలోనే ఉన్నాయని ఐక్యరాజ్యసమితి, డబ్ల్యుహెచ్ఒ వెలువరించిన తాజా గణాంకాలు చాటిచెబుతున్నాయి. ప్రపంచవ్యాపితంగా 33 శాతం మంది అంటే 73.6 కోట్ల మంది మహిళలు శారీరక లేదా లైంగిక హింసకు గురవతున్నారు. గత దశాబ్ద కాలంగా కానీ, 2021కి, ఇప్పటికీ పోల్చిచూసినా గానీ ఈ గణాంకాల్లో పెద్దగా మార్పేమీ రాలేదు. నరజాతి చరిత్ర సమస్తం పరపీడన పరాయణత్వం అని మహాకవి శ్రీశ్రీ అంటే అందులోనూ మహిళలపై పీడన మరీ దారుణం. కార్పొరేట్, సామ్రాజ్యవాద శక్తులు ఓ వినియోగ వస్తువులా చూపించే విషసంస్కృతిని ప్రోత్సహించడం, పురుషాధిపత్య భావజాలం ఈ దారుణాలకు కారణమవుతోంది. సన్నిహిత భాగస్వామి లేదా కుటుంబ సభ్యులు, పరిచయస్తుల నుంచే ఈ హింస అధికంగా ఉంటోంది. గత ఏడాదిలో 16 శాతం మంది 15–24 ఏళ్ల వయసున్న యువతులు భర్త, సన్నిహిత భాగస్వామి చేతిలో హింసకు గురయ్యారు. మరో ఆరు శాతం మంది ఇతరుల వల్ల లైంగిక వేధింపులకు గురవుతున్నారు. ఈ హింస వారి శరీరంపైనే కాకుండా మానసికంగానూ దీర్ఘకాలిక ప్రభావం చూపుతోంది. నిరాశ, ఆందోళన, మానసిక రుగ్మతలకుసైతం దారితీస్తోంది. ఈ హింసాకాండ ఆగేయాసియాలో 21 శాతం ఉండగా, తూర్పు ఆసియాలో 20 శాతం, మధ్య ఆసియాలో 18 శాతం, యూరప్ దేశాల్లో 16 నుంచి 23 శాతం ఉంది. తక్కువ అభివృద్ధి చెందిన దేశాల్లోనూ, భారత్‌సహా దక్షిణాసియాలోనూ, సబ్‌సహారా, ఓషియానియా దేశాల్లోనూ 37 శాతం మంది హింసకు గురికావడం మరింత దిగ్భ్రాంతికరం. మనదేశంలోనూ పరిస్థితి ఏమాత్రం ఆశాజనకంగా లేదు. జాతీయ నేరగణాంక సంస్థ (ఎన్‌సిఆర్‌బి) లెక్కల ప్రకారం 2021లో స్త్రీలపై అకృత్యాలకు సంబంధించి 4.28 లక్షల కేసులు నమోదయ్యాయి.

అవి ముందుటేడాదితో పోలిస్తే 15 శాతం అదనం. వాటిలో గృహ హింసకు సంబంధించినవే 1.36 లక్షలు. 2001–18 మధ్య కాలంలో అత్యాచార నేరాలు 70 శాతానికి పైగా ఎగబాకాయి. మహిళలపై హింసాత్మక, ఇతర నేరాలకు సంబంధించి జిల్లా, దిగువ న్యాయస్థానాల్లో 36 లక్షలు, హైకోర్టుల్లో మూడు లక్షలకుపైగా కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. లైంగిక నేరాల నుంచి చిన్న పిల్లల పరిరక్షణ చట్టం (పోక్సో) కేసులు 2016–20 మధ్య కాలంలో 30 శాతానికిపైగా పెరిగాయి. ఇల్లు, పనిచేసే చోటు, ఇంటర్నెట్.. ఇలా అన్ని చోట్లా మహిళలు వేధింపులకు గురవుతూనే ఉన్నారు. స్త్రీల భద్రతకు సంబంధించి 2021–22లో చేపట్టిన అంతర్జాతీయ అధ్యయనంలో మొత్తం 177 దేశాల్లో 148వ స్థానంలో మనదేశం ఉంది. మహిళలపై పెరిగిపోతున్న నేరాలను నియంత్రించలేని ఉత్తర ప్రదేశ్ సర్కారు సాయంత్రం పూట ప్రైవేటు కోచింగ్ సెంటర్లకు వెళ్లవద్దంటూ తాజాగా ఆదేశాలు జారీ చేయడం మరో విడ్డూరం. మనదేశంలో మణిపూర్‌లోనైనా, గాజాపై ఇజ్రాయిల్ దాష్టీకంలోనైనా అత్యధికంగా బలవుతున్నది మహిళలే. మద్యం, మాదక ద్రవ్యాలు, అశ్లీల చిత్రాల ప్రభావంతోనే ఎక్కువమంది దారుణాలకు పాల్పడుతున్నారని అధ్యయనాలు చెబుతున్నాయి. మోడీ, అమిత్‌షాల సొంత రాష్ట్రం గుజరాత్‌లోనే గత ఐదేళ్లలో 41 వేల మంది మహిళలు అదృశ్యం కావడం దేశంలో పరిస్థితిని తేటతెల్లం చేస్తోంది.

# అర్హతే ప్రమాణంగా సంక్షేమ పథకాలు: చీఫ్ విప్ ముదునూరి



మొగల్తూరు, నవంబర్ 30 (ప్రజాపాలన ప్రతినిధి) : అర్హతే ప్రమాణంగా అందరికీ సంక్షేమ పథకాలను అంద జేస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్, శాసనసభ్యులు ముదునూరి ప్రసాదరాజు అన్నారు. మొగల్తూరు మండలం కొత్తపాలెం గ్రామ సచివాలయం వద్ద గురువారం జరిగిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి గడచిన నాలుగున్నర సంవత్సరాల కాలంలో అందించిన తేడాను గమనించాలని ఆయన ప్రజలను కోరారు. ప్రతిపక్షాలు చేస్తున్న అసత్య ప్రచారాలను నమ్మవద్దని రాబోయే కాలంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. పేదల ప్రభుత్వం మళ్లీ రావాలని ఆయన అన్నారు. వాలంటరీలు, గృహ సారధులు, ప్రజా ప్రతినిధులు ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి నేటి వరకు అందిస్తున్న సంక్షేమ పథకాలను ఇంటింటికి వెళ్లి వివరించాలని ఆయన అన్నారు. సంక్షేమానికి పాటుపడుతున్న ప్రభుత్వానికి తోడుగా ఉండి ఆదరించాలని ఆయన కోరారు. గత నాలుగున్నర సంవత్సరాల కాలంలో గ్రామంలో జరిగిన రూ. 30.77 కోట్ల అభివృద్ధి, సంక్షేమ పథకాల ప్రగతిని తెలిపే బోర్డును ఆయన ప్రారంభించారు. ముందుగా కొత్తపాలెం గ్రామంలో రూ :82.50 లక్షలు జేజేఎం నిధులతో నిర్మించే పైపులైన్లు, మైక్రో ఫిల్టర్, సంపు ఇతర జలజీవన్ మిషన్ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కైలా సుబ్బారావు, నాయకులు కర్రి ఏసుబాబు, నిప్పులేటి సుభాష్ చంద్రబోసు, లోకం నాని, పడవల సత్యనారాయణ, మోటుపల్లి రామభాస్కరరావు, తన్నీడి గిరి, కొత్తపల్లి బాబు, రేవు నారాయణమూర్తి, పాల రాంబాబు, వేగి బాబి తదితరులు పాల్గొన్నారు.

# సొసైటీల ద్వారా ఇంటింటికి నిత్యావసరాల విక్రయం




భీమవరం, నవంబర్ 30 (ప్రజాపాలన ప్రతినిధి) :సహకార సొసైటీల ద్వారా ఇంటింటికి నిత్యావసర సరుకుల విక్రయాలు జరిగే విధంగా వెంప సొసైటీ త్రిసభ్య కమిటీ కృషి చేయడం అభినందనీయమని ఈ సందర్భంగా త్రిసభ్య కమిటీని అభినందిస్తున్నానని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. నాబార్డు సహకారంతో ఏర్పాటుచేసిన ఇంటింటికి నిత్యావసర సరుకుల నూతన వాహనాన్ని గురువారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఆయన ప్రారంభించి మాట్లాడారు. సహకార సంఘాలు రైతుల సహకారంతో మరింతగా అభివృద్ధి చెంది ప్రజలకు మేలు చేసే విధంగా పనిచేయాలని ఆయన కోరారు. వెంప సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్మన్ కలిదిండి మురళీకృష్ణంరాజు మాట్లాడుతూ ప్రజలకు నిత్యవసర సరుకులను మార్కెట్ కంటే తక్కువ ధరకే అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ సహకారంతో నూతన విధానానికి శ్రీకారం చుట్టడం జరిగిందని అన్నారు. ఇప్పటికే వెంపలో సొసైటీ ఆధ్వర్యంలో విజయవంతంగా సూపర్ మార్కెట్‌ను నడుపుతున్నామని అన్నారు. తమ సొసైటీ పరిధిలో సోమవారం శేరేపాలెం, కొత్తపాలెం, పాతూరు మంగళవారం పెదగరువు, దిరుసుమర్రు, బుధవారం ముత్యాలపల్లి, వారతిప్ప, గురువారం శ్రీరామపురం, ఏకోదిబ్బ, శుక్రవారం వెంప గ్రామాలలో ప్రజలకు ఈ మొబైల్ వ్యాన్‌ను అందు బాటులో ఉంచుతామని అన్నారు. వివాహాలు, ఇతర శుభకార్యాలకు 10 వేలు విలువగల నిత్యవసర సరుకులను కొనుగోలు చేసినవారికి ఉచితంగా డోర్ డెలివరీ చేస్తామని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో ఎంపీపీల సంఘం జిల్లా అధ్యక్షులు పేరిచర్ల విజయ నరసింహరాజు, ఏఎంసీ మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు, వెంప గ్రామ అభివృద్ధి కమిటీ కన్వీనర్ అల్లూరి కృష్ణంరాజు, దాట్ల శ్రీనివాసరాజు, ఫణి రాజు, త్రిసభ్య కమిటీ సభ్యులు సానబోయిన త్రిమూర్తులు, పాలపర్తి కుటుంబరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు



మచిలీపట్నం: నవంబర్ 30, ప్రజాపాలన :వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్యాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. గురువారం ఉదయం మచిలీపట్నం మండలం, సుల్తాన్నగరంలో మచిలీపట్నం – విజయవాడ జాతీయ రహదారి పక్కన ఉన్న సుమ కన్వెన్షన్ హాల్లో ఏర్పాటు చేసిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ జస్టిస్ యస్.అబ్దుల్ నజీర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలల విద్యార్థులతో పాటు జానపద కళాకారులు ప్రదర్శించిన నృత్య రూపకాలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి.కార్యక్రమంలో ముందుగా స్థానిక రాజుపేటకు చెందిన లిటిల్ ఫ్లవర్ పాఠశాల విద్యార్థులు స్వాగతం.. సుస్వాగతం అంటూ వేదికపై ఆసీనులైన రాష్ట్ర గవర్నర్ కు కూచిపూడి నృత్యంతో స్వాగతం పలికారు.అనంతరం, ఆధునిక కాలంలో రసాయనిక ఎరువులతో చేస్తున్న వ్యవసాయం వల్ల భూమికి జరుగుతున్న దుష్పరిణామాలను వివరిస్తూ స్థానిక శ్రీ బాలాజీ విద్యాలయం పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన నృత్య రూపకం విశేషంగా ఆకట్టుకుంది. రసాయన ఎరువుల వాడకం వల్ల గాలి, నీరు, నేల కలుషితం అయ్యి భూసారం క్షీణిస్తోందని, పర్యావరణహితమైన సేంద్రియ వ్యవసాయం వైపు రైతులందరూ అడుగులు వేయాల్సిన ఆవశ్యకతను తెలియజేస్తూ విద్యార్థులు నృత్యాన్ని ప్రదర్శించారు.అదేవిధంగా కేంద్ర ప్రభుత్వ సంక్షేమాభివృద్ధి పథకాలపై అవగాహన కల్పిస్తూ జానపద కళాకారులు బుర్రకథను ప్రదర్శించారు. కేంద్ర ప్రభుత్వం అర్హులైన వారికి అందిస్తున్న ప్రధానమంత్రి గరీభ్ కళ్యాణ్ అన్న యోజన, ప్రధానమంత్రి ఆవాస్ యోజన, పీఎం కిసాన్ సమ్మాన్ నిధి, పీఎం విశ్వకర్మ యోజన, పీఎం హర్ ఘర్ జలజీవన్ మిషన్, పిఎం జన్ ధన్ యోజన, పీఎం సురక్ష బీమా యోజన, పీఎం ఉజ్వల యోజన వంటి 17 రకాల కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన పరుస్తూ బుర్రకథను ప్రదర్శించారు.

## ప్రజా సంక్షేమం ముఖ్యమంత్రి జగన్ తోనే సాధ్యం




చీరాల, నవంబర్ 30, ప్రజాపాలన : ప్రజాసంక్షేమం ముఖ్యమంత్రి జగన్ తోనే సాధ్యమని, వైసీపీ ప్రభుత్వ పాలనలో పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని, మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైసీపీ పట్టణ అధ్యక్షులు కోండ్రు బాబ్జి అన్నారు. చీరాల నియోజకవర్గ శాసన సభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చీరాల నియోజకవర్గ ఇంచార్జీ కరణం వెంకటేష్ ల ఆదేశాల మేరకు, చీరాల మున్సిపల్ పరిధి క్లస్టర్–1లో, పేరాల శివాలయంవీధి సచివాలయం పరిధిలో, జరిగిన ఆంధ్రప్రదేశ్ కి జగనన్నే ఎందుకు కావాలంటే కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. పార్టీ జెండాను ఆవిష్కరించి, మా నమ్మకం నువ్వే జగన్ అనే సంక్షే మ పథకాల ఫ్లెక్సీని ఆవిష్కరించి, అనంతరం కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలోమున్సిపల్ ఛైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైఎస్సార్ సిపి పట్టణ–1 అధ్యక్షులు కోండ్రు బాబ్జీ, జేసీఎస్ పట్టణ ఇంచార్జీ కోలా శివ, బత్తుల అనిల్, కంపా అరుణ్, గుంటూరు ప్రభాకరరావు, కలవ కూరి యానాదిరావు, షేక్ సుభాని, డొక్కా ప్రవీణ్, దుడ్డు సైమన్, తలకాయల సుధీర్, ఈసర్ల అశోక్, మున్సిపల్‌సిబ్బంది, సచివాలయ సిబ్బం ది, సచివాలయ కన్వీనర్లు, మెప్మా సిబ్బంది, వాలంటీర్లు, గృహ సారధులు తదితరులు పాల్గొన్నారు.

# పొత్తులు.. ఎత్తులు షురూ...!

కడప, నవంబర్ 30, :కుమ్ములాట వల్ల ఆ సీటు జనసేన ఖాతాలోకి వెళ్లిపోనుందా..! కేడరే లేని జనసేనకు కొత్త నాయకులు తెరమీదకి రాబోతున్నారా ..? ఆ నియోజకవర్గంలో పరిస్థితులు చూస్తుంటే అలానే అనిపిస్తున్నాయి. నిన్న మొన్నటి వరకు స్తబ్దుగా ఉన్న జనసేన నేతలు ఇప్పుడు కడప జిల్లాలోని రాజంపేట నియోజకవర్గంపై కన్నేశారు. రాయలసీమలో జనసేనకు ఇచ్చే అతి తక్కువ సీట్లలో రాజంపేట ఒకటిగా కనబడుతుంది. కాపు సామాజిక వర్గం ఓటర్లు ఎక్కువగా ఉన్న ఆ నియోజకవర్గం నుంచి తమ అభ్యర్థిని పోటీకి సిద్ధం చేయాలని చూస్తుంది జనసేన.ఉమ్మడి కడప జిల్లాలో రాజంపేట రాజకీయాలకు ప్రత్యేక స్థానం ఉంది. రాజంపేటలో ఏ పార్టీ గెలిస్తే, ఆ పార్టీనే రాష్ట్రంలో అధికారంలో ఉంటుంది అనేది పార్టీల నమ్మకం. అందుకే రాజంపేటలో గెలుపు గుర్రాలకే టికెట్లు ఇస్తూ ఉంటారు. అందులో భాగంగానే ఈసారి ఇక్కడ తెలుగు దేశం పార్టీ గట్టి నాయకత్వం కోసం ఎదురు చూస్తుంటే, నేతలంతా టికెట్ల కోసం కుమ్ములాటలు చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఈసారి రాజంపేట సీటును జనసేనకు కేటాయించాలనే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. అంతేకాక జనసేన కూడా రాజంపేట సీటుపై గట్టిపట్టు మీద ఉన్నట్లు సమాచారం. కాపు సామాజిక వర్గం ఓటర్లు ఇక్కడ అధిక సంఖ్యలో ఉండటంతో ఈ సీటును జనసేనకు కేటాయించాలని చర్చలు కూడా జరిగాయంట. ఇప్పటివరకు జనసేనకు నాయకులు లేకపోయినా పార్టీని ముందుకు నడిపించేవారు లేకపోయినా సీటు మాత్రం కావాలని జనసేన పట్టుబట్టినట్లు సమాచారం.అయితే జనసేనకు సీటు వస్తుందనుకున్న తరుణంలో కొంతమంది నేతలు జనసేనలో చేరడానికి సిద్ధంగా ఉన్నారట. టికెట్ ఇస్తే ఖర్చు పెట్టుకుంటామని ఈసారి ఇక్కడ టీడీపీ గానీ, జనసేన గానీ గెలిచే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, అందుకే ఈ సీటుపై ఇరు పార్టీలు మల్లగుల్లాలు పడుతున్నట్లు సమాచారం. రాష్ట్రంలో టీడీపీ, జనసేన మధ్య పొత్తు కుదరడం, స్థానికంగా టీడీపీలో టికెట్ కోసం కుమ్ములాటలు నెలకొన్న పరిస్థితుల్లో రాజంపేట సీటు జనసేనకు ఇచ్చేందుకు టీడీపీ అదిష్టానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. రాజంపేటలో జనసేన తరపున పోటీ చేసేందుకు మాజీ డిఆర్‌డిఎ అసిస్టెంట్ ప్రాజెక్ట్ అధికారి యల్లటూరి శ్రీనివాసరాజు బరిలోకి దిగేందుకు సిద్ధమవుతున్నారట. అందులో భాగంగానే రాజంపేటలో జనసేన తరపున పలు కార్యక్రమాలను చేసుకుంటూ ముందుకు వెళుతున్నారట. త్వరలో అధికారికంగా జనపార్టీలో చేరుతారన్న టాక్ వినిపిస్తోంది.రాజంపేట టీడీపీలో టిక్కెట్ల కుమ్ములాటలో నాలుగు నుంచి ఐదు మంది పోటీ పడుతున్నారు. ముఖ్యంగా నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చెంగల్ రాయుడుతో పాటు మేడా విజయ శేఖర్ రెడ్డి, జగన్ మోహన్ రాజు, గంటా నరహరి వీరంతా టీడీపీ రాజంపేట టికెట్ రేసులో ఉన్నట్లు తెలుస్తోంది. ఇంతమంది టికెట్ రేసులో ఉన్నారు కాబట్టి వీళ్ళందర్నీ సర్ది చెప్పే కన్నా, ఈ స్థానాన్ని జనసేనకు కేటాయిస్తే మంచిదని టీడీపీ అధిష్టానం యోచిస్తున్నట్టు సమాచారం. గతంలో 2014 ఎన్నికల్లో టీడీపీ నుంచి గెలిచిన మేడా మల్లికార్జున్ రెడ్డి 2019 ఎన్నికలకు ముందు వైసీపీలో చేరి, గెలిచి ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు.జిల్లాల విభజన సమయంలో రాజంపేట జిల్లా కేంద్రం చేసినందుకు అక్కడ నిరసన కార్యక్రమాలు కూడా జరిగాయి. అందులో భాగంగా వైసీపీ ఇక్కడ తప్పకుండా గెలుస్తామని ఆలోచనతో ఉన్నట్లు తెలుస్తోంది. ఆ ఆలోచనలో భాగంగానే ఈసారి ఇక్కడ బలమైన అభ్యర్థిని నిలబెట్టి టీడీపీ గెలవాలని అనుకుంటుంది. ఈ తరుణంలోనే పార్టీలో టికెట్ కుమ్ములాటలు ఎక్కువ అవ్వడంతో, జనసేనకే అప్పచెబితే మంచిదన్న యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది.ఇక, యల్లటూరు శ్రీనివాసరాజు నందలూరు మండలం పాటూరుకు చెందిన వ్యక్తి కావడంతో సీటుపై ఆశలు పెంచుకుంటున్నారట. ఇంతవరకు జనసేన పార్టీలో డైరెక్ట్‌గా చేరనప్పటికీ, జనసేన నాయకులతో సంబంధాలు మెయింటైన్ చేస్తూ, సీటు కోసం ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. త్వరలోనే జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సమక్షంలో పార్టీలో చేరుతారన్న వార్తలు వినిపిస్తున్నాయి. రాజంపేట సీటును తనకే ఇవ్వాలంటూ శ్రీనివాసరాజు ఇప్పటికే జనసేన నేతలతో సంకేతాలు పంపినట్లు తెలుస్తోంది. ఎప్పుడైతే రాజంపేట సీటు జనసేనకు కేటాయిస్తారనే సమాచారం రావడంతో, కొందరు కీలక నేతలు సైతం జనసేనలో చేరి ఆ పార్టీ టికెట్ కోసం ప్రయత్నించే అవకాశాలు కూడా ఉన్నాయని టీడీపీ వర్గాలు చెబుతున్నాయి.అయితే, ఈసారి రాజంపేట సీటును జనసేన అడుగుతుందనేది మాత్రం స్పష్టంగా అర్థమవుతుంది. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఇప్పటికే జనసేన టీడీపీ పొత్తులు ఖరారై సీట్లు కూడా కేటాయింపులు జరుగుతున్న నేపథ్యంలో రాజంపేట విషయంలో జనసేన కొంత గట్టిపట్టు మీద ఉన్నట్లు సమాచారం. ఒకవేళ రాజంపేట సీటును జనసేనకు కేటాయిస్తే మొదటి స్థానంలో శ్రీనివాసరాజు ఉండే అవకాశాలైతే కనబడుతున్నాయి. ఒకవేళ టీడీపీనే ఈ స్థానంలో పోటీ చేయాలని అనుకుంటే మాత్రం, ఇప్పటికే టీడీపీ సీటు రేసులో నాలుగు నుంచి ఐదు మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. ఏది ఏమైనా రాజంపేట సీటును తెలుగు దేశం పార్టీనా, జనసేన అనే విషయం తేల్చాల్సి ఉంది.


నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకుంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలకు మీ కలం ద్వారా
ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళాలనుకుంటున్నారా? ఇంకెందుకు ఆలస్యం...?
మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి....
జాతీయ తెలుగు దినపత్రిక ప్రజాపాలన
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా, మండలాల వారీగా విలేకరులను ఆహ్వానిస్తుంది
అర్హత : నిజాన్ని నిర్భయంగా చెప్పగలిగే సత్తా ఉండాలి
వివరాలకు ఈ క్రింది నెంబర్లలో సంప్రదించండి..:
సెల్ : 8886022523, 9000621111,9848725373

జాతీయ తెలుగు దినపత్రిక ప్రజాపాలన దినపత్రికలో
పుట్టినరోజు / ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు రూ. 500
కోర్టు నోటీసులు / పబ్లిక్/ కంపెనీస్ నోటీసులు రూ. 600
Contact : 8886022523, 9000621111, 9948725373

Serves Members Serves People Connects Members
SNEHA CLUB
Pay Back to Society... Not to criticise any one...
All the donation to SNEHACLUB are exempted fromincome tax under section 80G of income tax act, 1961
Join & Support
Let this MISSION reach to the ROOTS of the SOCIETY for extending MUTUAL HELP
WE DARE ... to achieve what we wish
WE CARE ... to support us
Contact: 7416358036

కావలెను
స్నేహ గ్రూప్, హైదరాబాద్ నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
నెలకు రూ.15,000/- జీతం,
ట్రావెలింగ్ అలవెన్సు, ఇన్సెంటివ్ ఇవ్వబడును.
ఆసక్తి గలవారు మీ వివరాలని
ఈ క్రింది నెంబర్ కి వాట్సాప్ చేయగలరు.
7660027683, 91549 58315

SNEHA MACS LTD Ph : 7660027682
"THE SNEHA MUTUALLY AIDED CO-OPERATIVE THRIFT AND CREDIT SOCIETY LIMITED"
స్నేహ మ్యూచువల్ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్
మీ డిపాజిట్ 7 సం॥లకే రెట్టింపు (Double)
మీ మనవళ్ళకు మరియు మనవరాళ్ళకు చదువుకు, పెళ్ళికోసం కానుకగా
5 సం.ల ఫిక్స్‌డ్ డిపాజిట్‌పై 12% వడ్డీ
గత 20 సం॥లుగా సమాజ మార్పు కోసం కంపెనీకి వచ్చే లాభాలను పేద ప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ SOCIAL ENGINEERING చేస్తున్నాం
H.NO. NO. 6-2-19/3/12, 3rd Floor, Doulat Plaza, Lakdikapool, Hyderabad, Telangana.
Email : snehamacsltd@gmail.com

స్నేహ పెండ్లిపిలుపు
స్నేహ మ్యారేజ్ బ్యూరో
వివరాలకు :
https://snehapellipilupu.com/
9154958315

SNEHA MACS LTD Ph : 040-23233989
"THE SNEHA MUTUALLY AIDED CO-OPERATIVE THRIFT AND CREDIT SOCIETY LIMITED"
Regd. No. TS/ DCO/HYD/MACS/2017?314 Dt 30th May 2017
స్నేహ పెన్షన్ స్కీమ్
చేరండి ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోండి
01 జనవరి 2021 నుండి 7 సం॥ల పాటు డిపాజిట్ చేసిన వారికి డబుల్ ఎమౌంట్ ఇవ్వబడును
సంవత్సరానికి 11% వడ్డీ ఇవ్వబడును
మీ డిపాజిట్ లభించే వడ్డీ
రూ. 1,00,000/- రూ. 11,000/-
రూ. 5,00,000/- రూ. 55,000/-
రూ. 10,00,000/- రూ. 1,10,000/-
మీ మనవళ్ళకు మరియు మనవరాళ్ళకు చదువకు, పెళ్ళికోసం కానుకగా
మీ డిపాజిట్ 7 సం॥లకే రెట్టింపు (Double)
డాక్టర్ కె. శివభాగ్యారావు IRS, VRS చైర్మన్
ఎస్. రామకృష్ణ మ్యాక్స్ ప్రెసిడెంట్, సెల్ : 9133312134

bahujan bazaar
మీరు కోరుకున్న పుస్తకాలు / ప్రొడక్ట్స్ మీ ఇంటికి వద్దకే చేర్చే ఆన్లైన్ షాపింగ్
To Order Visit : www.bahujanbazaar.in
Contact No. : 8886022523

# దళితులకు విద్యుత్ వద్దా..?



కాశినాయన: ప్రజా పాలన ప్రతినిధి: ఆ గ్రామంలో అన్ని రకాల కులాలకు చెందిన వారు నివాసంఉంటూ,ఒకరి తో ఒకరు ఐక్యంగా ఉంటూ కుటుంబ సభ్యుల్లా కలిసి మెలిసి ఉంటున్నారు. వారికి లేని బేధాలు, విద్యుత్ సరఫరా లో విద్యుత్ అధికారులు బేధాలు చూపుతున్నారు. గ్రామంలో విద్యుత్ సబ్ స్టేషన్ ఉంది.గ్రామం చుట్టు ఉన్న అన్ని కాలనీలు24గంట లు విద్యుత్ ఇస్తూ కేవలం మండలంలో ఉండే అన్ని గ్రామాల మాదిగ వాడలకు మాత్రం రాత్రి 9గంటలుదాటి తే కరెంటు మెరుపు తీగలా గబ్బున ఆరిపోతుంది దీంతో ముసలివాళ్ళు, పిల్లలు ఉక్కపోతతో,దోమల స్వైర విహారం చేస్తూ అల్లాడిపోతున్నారు.అక్కడి దళితులు. కడపజిల్లా కాశినాయన మండలం లోనిఅమగం పల్లి లో విద్యుత్ సబ్ స్టేషన్ఉన్నప్ప టికీ ఎప్పుడుకరెంటుపోతుందో వస్తుందో తెలియని పరిస్థితి.సబ్ స్టేషన్ ఉన్న గ్రామాల్లో 24 గంటలు విద్యుత్ సరఫరాచేయాలని ప్రభుత్వ నిబంధనలు చెబుతున్నాయి.వీటిని తుంగలో తొక్కిన విద్యుత్ అధికారు లు ప్రధాన రహదారిపై,అగ్రకులాల ఇళ్లల్లో ,మాల వాడలో విద్యుత్ నిరం తరం సరఫరా అవుతుంది. కేవలం మాదిగ వాడకు మాత్రం సరఫరా ఉండదు ప్రధాన రహదారి లో పక్కపక్కనే ఉన్న స్తంభాలలో ఒక స్తంభం లైన్లకు విద్యుత్ ఉంటుంది.మరొక స్తంభం లైన్ కు విద్యుత్ సరఫరా ఉండదు. అదే మాదిగ వాడకు వచ్చేలైన్.ఈ విషయాన్ని విద్యుత్ అధికారులకు రాత పూర్వకంగా అక్కడి ప్రజలు ఇచ్చిన, వారు సరఫరా చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారు.మీ లైన్ పందులకు వేస్తుండటంతో సరఫరా ఆగిపోతుందని ఒక సాకు చెబుతున్నారు. ప్రతి రోజు లైన్ కు పందులు తగులుతున్నాయా అని ప్రశ్నిస్తే జవాబు ఉండదు.మా కాలనీ పై కక్ష్య సాధింపు ఏమిటని,ప్రక్కన ఉన్న ఇంటికి కరెంటు ఉంటే,మాఇంటిలో మబ్బు ఉండటం లో ఆంతర్యం ఏమిటని అక్కడి ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఒక ఊరిలో ఇంత వ్యత్యాసం ఏమిటని ప్రశ్నిస్తున్నారు.తక్షణమే గ్రామం అంతాఒకవిధం గా విద్యుత్ సరఫరా చేయాలని లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టాల్సి వస్తోందని వారు హెచ్చరించారు. కావున అధికారులు తమ సమస్యపై వెంటనే చర్యలు తీసుకొని పేద దళితులకు న్యాయం చేస్తారని కోరుతున్నారు

## ప్రధానమంత్రి విక్సిట్ భారత్ సంకల్ప యాత్ర



ప్రజా పాలన బద్వేల్ ప్రతినిధి: బద్వేల్ పట్టణంలోని లక్ష్మిపాలెం గ్రామ సచివాలయం లో ప్రధానమంత్రి విక్సిట్ భారత్ సంకల్ప యాత్రలి కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో నూర్జహాన్, ఉపసర్పంచ్ వెంకటరమణ, పంచాయతీ కార్యదర్శి నాగలక్ష్మి, డాక్టర్ జోత్స్న సుమలత, ఆయుర్వేద డాక్టర్ పద్మనాభ రాజు, ఏపీఎం సుబ్బరాయుడు విచ్చేసి అనంతరం గ్రామంలో ఉన్న ప్రజలందరికీ మరియు విద్యార్థి విద్యార్థులకు ప్రధానమంత్రి విక్సిట్ భారత్ సంకల్ప యాత్ర గురించి బిగ్ స్క్రీన్ పై అవగాహన కల్పించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రజలకు అందిస్తున్న పథకాల గురించి తెలపడం జరిగింది ఇప్పటివరకు పథకాల ద్వారా 13.5 కోట్ల మంది ప్రజలకు కొళాయి కలెక్షన్లు ఇవ్వడం జరిగిందని తెలిపారు,11 కోట్లపైగానే రైతులకు ఇప్పటివరకు 2.6 లక్షల కోట్లు సహాయం అందించిందని తెలిపారు ప్రధానమంత్రి ఉజ్వల యోచన పథకం కింద 10 కోట్లకు పైగా గ్యాస్ కనెక్షన్లు ఇవ్వడం జరిగిందని తెలిపారు ఎన్నో రకాల పనులను ప్రధానమంత్రి యువజన పథకాల కింద ప్రజలకు అందుతున్నాయని తెలిపారు ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ వెంకటసుబ్బయ్య, అన్ని డిపార్ట్మెంట్ల అధికారులు, సచివాలయ సిబ్బంది ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ ఎస్ సి, ఎస్ టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా సిహెచ్. శివ మల్లేశ్వరావు




బాపట్ల, ప్రజాపాలన ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ ఎస్ సి, ఎస్ టీ ఉద్యోగుల సంక్షేమ సంఘంరాష్ట్ర కార్యవర్గ సమావేశం లోబాపట్ల జిల్లా రేపల్లె డిపో కు చెందిన సిహెచ్. శివ మల్లేశ్వరావు ను రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నుకోవడం జరిగిందని రాష్ట్ర అధ్యక్షులు నక్కా కాంతారావు ప్రకటించారు ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గం అభినందనలు తెలిపారు.రాష్ట్ర గౌరవ అధ్యక్షులుగోకనకొండ శరత్ బాబు,సంఘం వ్యవస్థాపక అధ్యక్షులుఎం. అబ్రాహాము గారు.ఇ. డి ఆంజనేయులు గారు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్పి డి ఎస్ బాబు రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండాల రవికుమార్. గుంటూరు జిల్లా అధ్యక్షులు నవీన్ కుమార్. గుంటూరు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కె. రమేష్గుంటూరు జిల్లా కార్యదర్శినాగరాజు. రాష్ట్ర కార్యదర్శి రవి కుమార్ అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా శివ మల్లేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర లోని పి టీ డి ఎస్ టీ. ఎస్ సి. ఉద్యోగుల సంక్షేమం కొరకు పని చేస్తానని ఈ బాధ్యత నా మీద ఉంచినందుకు రాష్ట్ర కమిటీ కి కృతజ్ఞతలు తెలిపారు.

# జాతీయ కీటక జనిత వ్యాధులనియంత్రణ కార్యక్రమం



పోరుమామిళ్ల ప్రజాపాలన ప్రతినిధి: పోరుమామిళ్ల సామాజిక ఆరోగ్య కేంద్రములో, టేకూర్ పేట, నరసాపురం, కలసపాడు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆరోగ్య మరియు వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలతో,జాతీయ కీటక జనిత వ్యాధులనియంత్రణ కార్యక్రమం పై మాట్లాడుతున్న, పోరుమామిళ్ల మలేరియా సబ్ యూనిట్ అధికారి,శ్రీ, తక్కోలు నరసింహా రెడ్డి, ఈ సమావేశములో దోమల పెరుగుదలను అరికడదాం, దోమల రకాలు, దోమల ద్వారా వ్యాప్తి చెందే వ్యాదులు, దోమ జీవిత చరిత్ర, దోమల వ్యాప్తిని అరికట్టుటకు తీసుకోవలసిన చర్యలు, మొదలైన విషయాలను, వైద్య సిబ్బందికి ఆశా కార్యకర్తలకు, పోరుమామిళ్ల, సబ్యూనిట్ అధికారి, టి. నరసింహా రెడ్డి, వివరించడం జరిగింది, గ్రామాలల్లో, పరిసరాల పరిశుభ్రతకు,పూర్తి ప్రాధాన్యత ఇవ్వాలని , మురికి నీరు నిల్వ లేకుండా డ్రైనేజీ కాలువలను పారే విదంగా, గ్రామ సెక్రటరీ వారికి వివరించాలని, అటువంటి ప్రాంతాలను మీరుగుర్తించి వారికి తెలియచేయాలని,సబ్ యూనిట్ అధికారి టి. నరసింహా రెడ్డి సిబ్బందికి తెలియచేశారు, మంచి నీరు నిలువ వున్న ప్రాంతాలల్లో పెరిగే దోమలు అనాపిలిస్, ఈడీస్ ఈజిప్ట్, మలేరియా, చికెన్ గునియా, డెంగీ,జ్వరాలను కలుగ చేయునని తెలిపారు, మరియూ మురికి నీటి గుంటలు, మురికి కాలువల్లో పెరిగే,క్యూలెక్స్ దోమ బోధకాలు,అనగా ఫైలేరియా, మరియూ మెదడు వాపు జ్వరాలు కలుగ చేస్తాయని సబ్ యూనిట్ అధికారి తెలియచేశారు,ఫ్రైడే, డ్రై డే కార్యక్రమంలో భాగంగా, దోమ పుట్ట కూడదు,దోమ కుట్ట కూడదు, అనే నినాదముతో, దోమ గ్రుడ్డు,లార్వా,దశలోనే నియంత్రించవలెను,ప్రతి శుక్రవారం, ఇంటి లోని తొట్లను,కుండలను, ఎయిర్ కూలర్ లనుసంపులను, ట్యాంక్ లను సున్నము బ్లీచింగ్ మొదలగు మిశ్రమాన్ని ఉపయోగించి పరిశుభ్రపరిచి,ఒక గంట యండలో ఆరబెట్టి తర్వాత నీళ్లు నింపుకోవాలని ప్రజలకు తెలియచేయాలి, ఇంటి చుట్టూ,మరియూ బహిరంగ ప్రదేశాల్లో వున్న , కొబ్బరి బొండాలు,పాత టైర్లు, పగిలిన ప్లాస్టిక్ బిందెలను,అన్నిటిని కాల్చి వేయాలి, దోమ కాటుకు గురికాకుండా ప్రతి ఒక్కరు దోమ తెరలను వాడమని చెప్పాలి,పూర్తిగా ఒంటి నిండా బట్టలు ధరించాలని, వేపాకు పొగ వేసుకోమని, గ్రామాలల్లో వున్న పాత రోళ్లను బోల్ల త్రిప్పాలని,రోటి నిండా ఇసుకతో నింపాలని నీరు నిల్వ ఉండకుండా చేయాలని, అందరికి మలేరియా సబ్ యూనిట్అధికారి, టి. నరసింహా రెడ్డి సిబ్బందికి తెలియచేసారు,.ఈ కార్యక్రమం లో పోరుమామిళ్లసామాజిక ఆరోగ్య కేంద్రం, సూపరింటెండెంట్, , వెంకట నాగేంద్ర, , గైనిక్ డాక్టర్, శ్రీలత, మాజీ డిప్యూటీ , మార్కా రెడ్డి, ఆర్థో వై ధ్యాధి కారి, రవి, మూడు ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు,.

## నిష్పక్షపాత పాలనతో సుస్థిర అభివృద్ధి సాధ్యం




విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిష్పక్ష పాలనతో రాష్ట్రంలో సుస్థిర అభివృద్ధి సాధ్యం అయిందని, పేదల జీవన ప్రమాణాలు మెరుగుపడినట్లు ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. 31 వ ముత్యాలంపాడులోని 211 వ వార్డు సచివాలయ పరిధిలో గురువారం జరిగిన 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజారెడ్డి, స్థానిక కార్పొరేటర్ పెనుమత్స శిరీష సత్యంతో కలిసి ఆయన పాల్గొన్నారు. తొలుత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి ఘన నివాళులు అర్పించి, పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం సచివాలయం వద్ద సంక్షేమాభివృద్ధి కార్యక్రమాల బోర్డును ఆవిష్కరించారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాన్ని సమపాళ్లలో ముందుకు తీసుకువెళ్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని ఈ సందర్భంగా మల్లాది విష్ణు అన్నారు. పల్లెల్లో 92 శాతం మంది ప్రజలకు, పట్టణాలలో అయితే 87 శాతం మందికి ఏదో ఒక పథకం ద్వారా లబ్ధి చేకూర్చిన ఏకైక ప్రభుత్వం స్వతంత్ర భారతదేశంలో వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కటేనని చెప్పుకొచ్చారు. 211 వ వార్డు సచివాలయ పరిధిలో గత నాలుగున్నరేళ్లలో డీబీటీ ద్వారా 6 కోట్ల 25 లక్షల 46 వేల 913 రూపాయల లబ్ధి చేకూర్చగా నాన్ డీబీటీ ద్వారా 8 కోట్ల 34 లక్షల వేయి 179 రూపాయలు మేలు కలిగించినట్లు వెల్లడించారు. మొత్తంగా 14 కోట్ల 77 లక్షల 48 వేల 92 రూపాయల లబ్ధి కలిగించినట్లు వివరించారు. తెలుగుదేశం అధికారంలో ఉండగా నవరత్నాలు వంటి ఒక్క కార్యక్రమాన్ని అయినా చంద్రబాబు చేపట్టగలిగారా..? అని సూటిగా ప్రశ్నించారు. కనుకనే ఈ ప్రభుత్వానికి ప్రజల ఆశీర్వాద బలం మెండుగా ఉందని రానున్న ఎన్నికల్లో తిరుగులేని మెజార్టీతో వైఎస్ జగన్మోహన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు టి.మురళీకృష్ణంరాజు, కంభం కొండలరావు, సచివాలయ సిబ్బంది, కన్వీనర్లు, గృహ సారథులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి బహిరంగ సభకు భారీ ఏర్పాట్లు



భీమవరం, నవంబర్ 30 (ప్రజాపాలన ప్రతినిధి) : డిసెంబర్ 8వ తేదీన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జగనన్న విద్యా దీవెన కార్యక్రమంలో పాల్గొనడానికి భీమవరం వస్తున్న నేపథ్యంలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వ విప్ ,ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రోగ్రాం కోఆర్డినేటర్, ఎమ్మెల్సీ తలశిల రఘురాం గురువారం స్థానిక క్యాంపు కార్యాల యంలో ఎమ్మెల్యే గ్రంధిని కలిసి ఏర్పాట్లపై చర్చించారు. అనంతరం గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజు రియంబర్స్మెంటుకు సంబంధించి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జగనన్న విద్యాదీవెన పథకం నిధులను భీమవరం నుండి విడుదల చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమం భీమవరంలో జరగడం జిల్లా ప్రజల, విద్యార్థుల అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. పేద, బడుగు, బలహీన, సామాన్య మధ్యతరగతి వర్గాల పిల్లలు ఉన్నత చదువులు చదివి తమ భవిష్యత్తును బంగారు బాటగా తీర్చిదిద్దుకోవడానికి దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని అమలు చేశారని ఆయన గుర్తు చేశారు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన పాలకులు ఈ పథకాన్ని నిర్వీర్యం చేసే దిశగా పనిచేసి పేద విద్యార్థులకు ఉన్నత చదువులను దూరం చేశారని ఆరోపించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తండ్రి బాటలో నడుస్తూ జగనన్న విద్యా దీవెన పథకాన్ని పూర్తిస్థాయిలో విజయ వంతం చేస్తున్నారని ఆయన తెలిపారు. డిసెంబర్ 8వ తేదీన భీమవరంలో జరిగే భారీ బహిరంగ సభను ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.

# అంబేద్కర్ జయంతి వేడుకలు

కడప జిల్లా ప్రజాపాలన ప్రతినిధి: పోరుమామిళ్ల మండలంలో డిసెంబర్ ఆరో తారీఖున డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి చనిపోయిన దినాన్ని పురస్కరించుకొని ఆ రోజు ఆ మండల అంబేద్కర్ యువజన సంఘ అధ్యక్షుడు లక్కిలేని మల్లికార్జున మరియు రామోజీ మనోజ్ వారు తరఫున రక్తదానం శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది కావున ప్రతి ఎస్సీ ఎస్టీ, బీసీ ముస్లిం మైనారిటీలు అందరూ కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని వారు తెలియజేశారు భారత జాతి కోసం శ్రమించిన మహా విద్య వేత మరియు రాజ్యాంగాన్ని రచించిన గొప్ప వ్యక్తి మనకోసం చనిపోవడం అనేది ఆలోచించాల్సిన విషయం కావున ప్రతి ఒక్కరు కూడా డిసెంబర్ ఆరో తారీఖున యువతీ యువకులు ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం మూడు గంటల వరకు రక్తదాన శిబిరం జరుగుతున్నది కావున ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో పాల్గొని చనిపోయిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారిని గుర్తు చేసుకోవాలని ఎంతోమంది విద్యావంతులు మేధావులు ఈయన రచించిన రాజ్యాంగం పట్ల అభివృద్ధి పొందారని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రామోజీ మరియు యువత అధ్యక్షుడు మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## వలసదారుల ఓటు హక్కును తొలగించవద్దు




నరసాపురం, నవంబర్ 30 (ప్రజాపాలన ప్రతినిధి) : ఉద్యోగాలు, వృత్తి, వ్యాపారాల నిమిత్తం ఇతర రాష్ట్రాలు, ప్రాంతాలకు తరలి వెళ్లిన నరసాపురం నియోజకవర్గ వాసుల ఓటు హక్కును తొలగించకుండా చర్యలు తీసు కోవాలని కోరుతూ జనసేన పార్టీ రాష్ట్ర పీఏసీ సభ్యుడు, నరసాపురం నియోజకవర్గ ఇంచార్జ్ బొమ్మిడి నాయకర్ పార్టీ నాయకులతో కలిసి గురువారం నరసాపురం ఆర్డీవో ఎం అచ్యుత అంబరీష్ కు వినతిపత్రం అందజేశారు. జీవనోపాధి నిమిత్తం ఉద్యోగాలు, వృత్తి, వ్యాపారాల రీత్యా నియోజకవర్గానికి చెందిన పలువురు ఇతర ప్రాంతాలలో కొనసాగుతున్నా వారి ఓటు హక్కు మాత్రం మన ప్రాంతంలోనే కొనసాగుతుందని అటువంటి వారి ఓటు హక్కును యధావిధిగా కొనసాగించాలని ఈ సందర్భంగా వారు ఆర్డీవోకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ భారతి సురేష్, పార్టీ సీనియర్ నాయకులు జక్కం బాబ్జి, కోటిపల్లి వెంకటేశ్వరరావు, ఆకన చంద్రశేఖర్, కొల్లాటి గోపికృష్ణ, నిప్పులేటి తారక రామారావు, పోలిశెట్టి సాంబ, లక్కు బాబి, కూనపరెడ్డి రామకృష్ణ, గ్రంధి నాని, బొమ్మిడి రామ్మూర్తి, పలువురు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి తెదేపా నాయకులు ఆర్థిక సాయం



గోకవరం ప్రజా పాలన నవంబర్ 30: గోకవరం మండలం కృష్ణుని పాలెం ఆర్ అండ్ ఆర్ కాలనీ నిర్వాసితులు కొడమంచిల నాగేశ్వరరావు గత పంచాయతీలో పారిశుధ్య కార్మికుడిగా విధులు నిర్వహిస్తున్నాడు గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యం కారణంగా మరణించడం జరిగింది.తెదేపా నాయకులు ఆర్థిక సహకారంతో ఆర్ అండ్ ఆర్ కాలనీలో నివాసం ఉంటున్న కొడమంచిల నాగేశ్వరరావు కుటుంబానికి తెదేపా నాయకులు ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు 25 కేజీల రైస్ బ్యాగ్ కాయ కూరలు కిరాణా సామాన్లు ఆర్థిక సాయం చేయడం జరిగిందని తెలిపారు. ఎవరు కష్టం లో ఉన్న అదుకొంటుందని తెదేపా నాయకుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పాలూరు బోసు బాబు రాష్ట్ర ఎస్సీ సేల్ ఉపాధ్యక్షులు ఈది అశోక్. మండల యువత అధ్యక్షులు గుండా శివ ప్రసాద్. లంక హరిబాబు. మోర్త చిట్టిబాబు. మండిగ బాలాజీ. పాలడి శ్రీను. స్టూడియో రాజ్. కొంగరపు రాజు. లంక పోసిబాబు.సిద్ద సత్యనారాయణ, పెనుమాకుల రత్నం, కూరసం వెంకన్న దోర, గేదెల చిన్న సుబ్బారావు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 25వ బూత్ పరిధిలో భవిష్యత్తుకు గ్యారెంటీ



నరసాపురం, నవంబర్ 30 (ప్రజాపాలన ప్రతినిధి) : తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం గురువారం పట్టణంలోని 25వ బూత్ పరిధిలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు పార్టీ నాయకులతో కలిసి పాల్గొని వాటిలోని ఇంటింటికి వెళ్లి భవిష్యత్తుకు గ్యారెంటీ పథకంలోని అంశాలను ప్రజలకు వివరించారు. భవిష్యత్తు గ్యారెంటీ బాండ్లను అందజేశారు. ఈ సందర్భంగా పొత్తూరి రామరాజు మాట్లాడుతూ వైసిపి అవినీతి పాలన అంతం కావాలంటే రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీకి ఘనవిజయం చేకూర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి కొల్లు పెద్దిరాజు, బీసీ సెల్ అధ్యక్షుడు పెండ్ర శ్రీనివాస్, టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు తాడివాడ రమేష్ బాబు, అప్పన రమేష్ పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏపీలో కొత్త పార్టీ...



విశాఖపట్టణం, నవంబర్ 30,:జేడీ లక్ష్మీనారాయణ కొత్త పార్టీ పెట్టే యోచనలో ఉన్నారు. ఈ మేరకు ఆయన మీడియాకు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లో రానున్న ఎన్నికల్లో కొత్త పార్టీ ఏర్పాటుకు ప్రయత్నిస్తున్నామని ఆయన తెలిపారు. కొత్త పార్టీల అవసరం ఏపీలో ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇప్పుడున్న రెండు పార్టీల పాలనను ప్రజలు చూశారని, అయితే ఎవరు వచ్చినా రాష్ట్రాభివృద్ధి ఆశించినంత మేర జరగడం లేదని ప్రజలు ఎక్కువ మంది ప్రత్యామ్నాయం వైపు చూస్తున్నారని జేడీ లక్ష్మీనారాయణ తెలిపారు. దీనిపై మేధావులతో సంప్రదింపులు జరుపుతున్నామని తెలిపారు. అందరితో మాట్లాడిన తర్వాత కొత్త పార్టీపై నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. జేడీ లక్ష్మీనారాయణ గత లోక్‌సభ ఎన్నికల్లో జనసేన పార్టీ తరుపున విశాఖ పార్లమెంటుకు పోటీ చేసి ఓటమి పాలయ్యారు. ఈసారి ఏ పార్టీలో చేరతారన్న ఉత్కంఠకు ఆయన తెరదించారు. 2019 పార్లమెంట్ ఎన్నికల్లో జనసేన తరపున విశాఖ నుంచి పార్లమెంట్ కు పోటీ చేశారు. మూడో స్థానంలో నిలిచారు. ఆ తర్వాత పవన్ కల్యాణ్ సినిమాలు చేస్తున్నరన్న కారణం చూపి ఆయన పార్టీకి రాజీనామా చేశారు. తర్వాత స్వచ్ఛంద సంస్థ పెట్టుకుని వ్యవసాయ అంశాలపై పని చేస్తున్నారు. విశాఖలోనే మళ్లీ పోటీ చేయాలని నిర్ణయించుకున్న ఆయన వలు అంశాలపై స్పందిస్తున్నారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై కేసు వేసి పోరాడుతున్నారు. అయితే ఆయన అన్నిపార్టీలనూ పొగుడుతూం డటంతో ఎప్పటికప్పుడు ఆయన ఫలానా పార్టీలో చేరబోతున్నారన్న ప్రచారం జరుగుతూ వస్తోంది. విశాఖలో జేడీ ఫౌండేషన్, నిపుణ హ్యూమన్ డెవలప్మెంట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డిసెంబర్ 2న విశాఖలో మెగా జాబ్ మేళాను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ జాబ్ ఫేర్‌లో 50కు పైగా కంపెనీలు పాల్గొంటున్నాయన్నారు. సెలెక్ట్ అయిన వారికి అక్కడికక్కడే ఆఫర్ లెటర్లను ఇస్తామని వెల్లడించారు. పదో తరగతి, ఆపై విద్యార్హత ఉన్నవారు జాబ్ మేళాకు హాజరు కావచ్చని చెప్పారు. కొంచెం వెనుకబడిన అభ్యర్థులకు స్కిల్ డెవలప్ మెంట్ ప్రోగ్రామ్ ను నిర్వహిస్తామని తెలిపారు. తాను కొత్త పార్టీ పెట్టి ఆ పార్టీ తరుపునే విశాఖ పార్లమెంటు నుంచి పోటీ చేయడానికి ఆయన సిద్ధమవుతున్నారని సమాచారం .బీఆర్ఎస్ పార్టీలో చేరుతారని ఏపీ అధ్యక్ష పదవి తీసుకుంటారని ప్రచారం జరిగింది. కేసీఆర్ నిర్ణయాలను పలువార్లు ప్రశంసించారు. కానీ తర్వాత అలాంటిదేమీ లేదని ప్రకటించారు. ఓ సారి వైసీపీ అధినేత ను కూడా ప్రశంసించారు.

దాంతో ఆయన వైసీపీలో కూడా చేరుతారని ప్రచారం జరిగింది. కానీ ఆ విషయాన్నీ ఆయన ఖండించారు. టీడీపీలో చేరే విషయంపై ఎప్పుడూ రూమర్స్ రాలేదు కానీ మళ్లీ జనసేనలో చేరుతారన్న చర్చ అయితే జరిగింది. కానీ పవన్ ఆయనను ఆహ్వానించలేదు... ఆయన కూడా పవన్ ను పార్టీలోకి వస్తానని అడగలేదు. ఈ కారణంగా పెండింగ్ పడిపోయింది. చివరిగా ఆయన సొంత పార్టీ ఆలోచన చేస్తున్నారు.

## తిరుమల చేరుకున్న చంద్రబాబు



తిరుమల: టీడీపీ అధినేత, ఏపీ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తిరుమల చేరుకున్నారు. గాయత్రి నిలయం వద్ద చంద్రబాబుకు టీటీడీ అధికారులు స్వాగతం పలికారు. సతీమణి భువనేశ్వరితో కలిసి చంద్రబాబు తిరుమలకు చేరుకున్నారు. రాత్రికి తిరుమలలోనే చంద్రబాబు బస చేస్తారు. నేడు ఉదయం శ్రీవారిని చంద్రబాబు దంపతులు దర్శించుకోనున్నారు. తిరుమల అతిథి గృహం బయట వేచి ఉన్న కార్యకర్తల వద్దకు చంద్రబాబు వెళ్లి ఆప్యాయంగా పలకరించారు. హైదరాబాద్ నుంచి ఇండిగోవిమానంలో నారా భువనేశ్వరి, నారా చంద్రబాబునాయుడు రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్నారు. ఎయిర్ పోర్టులో చంద్రబాబుకు టీడీపీ నేతలు, కార్యకర్తలు, జనసేన నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. రేణిగుంట విమానాశ్రయం నుంచి తిరుమలకు వెళ్లే దారిలో పలుచోట్ల చంద్రబాబుకు టీడీపీ నేతలు ఘన స్వాగతం పలికారు.

# సింగనమల కోసం వెయిటింగ్...





అనంతపురం, నవంబర్ 30,:అనంతపురం జిల్లాలో సింగనమల నియోజకవర్గానికి ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. ఈ నియోజకవర్గంలో విజయం సాధించిన పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందన్న సెంటిమెంట్ బలంగా ఉంది. 2004 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున మాజీమంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత శైలజనాథ్ ఈ నియోజకవర్గం నుంచి గెలుపొందారు. అప్పటి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారు.. రెండోసారి శైలజానాథ్ గెలవడంతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. 2014లో తెలుగుదేశం పార్టీ తరఫున యామిని బాల విజయం సాధించారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చింది. 2019 ఎన్నికల్లో వైఎస్ఆర్ సీపీ తరపున జొన్నలగడ్డ పద్మావతి విజయం సాధించారు. రాష్ట్రంలో వైఎస్ఆర్సీపీ అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి పదవి బాధ్యతలు స్వీకరించారు. ఇలా పలుదఫాలుగా ఆ నియోజకవర్గంలో ఏ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యేగా గెలిస్తే ఆ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందని ఇక్కడ ప్రజల నమ్మకం. అయితే ప్రస్తుతం ఎస్సీ నియోజకవర్గమైన సింగనమలలో తెదేపాలో గ్రూపు రాజకీయాలు తారాస్థాయికి చేరుకున్నాయి. ఎన్నికలు సమీపిస్తుండడంతో ఈ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ తరఫున ఎమ్మెల్యే టికెట్ ఆశించే వారి సంఖ్య నానాటికి పెరుగుతూ వస్తుంది. నియోజకవర్గంలో బుక్కరాయసముద్రం, నార్పల, సింగనమల, గార్లదిన్నె, ఎల్లనూరు, పుట్లూరు మండలాలు ఉంటాయి. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ నుంచి టికెట్ ఆశించే వారి సంఖ్య ఎక్కువైంది. ప్రస్తుత రాజకీయాల పరిణామాల దృష్ట్యా చంద్రబాబు స్కిల్ డెవలప్మెంట్ కేసులో బెయిల్ రావడం.. మాజీమంత్రి నారా లోకేష్ యువగలం పునర్ ప్రారంభం కావటం తెలుగుదేశం పార్టీ కి రాష్ట్రంలో కొంత పుంజుకున్నట్లు కనిస్తున్నాయి. రాష్ట్ర నేతల్లోనూ వచ్చే ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి వస్తుందని ధీమా పెరిగింది. దీంతో నియోజకవర్గాల్లో టికెట్లు ఆశించే వారి సంఖ్య కూడా పెరిగింది. 2014 ఎన్నికల్లో సింగనమల నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ తరపున ఎమ్మెల్యేగా గెలిచిన యామిని బాల ప్రస్తుతం వైఎస్ఆర్సీపీలో కొనసాగుతున్నారు. 2019 ఎన్నికల్లో బండారు శ్రావణి తెలుగుదేశం పార్టీ తరపున అభ్యర్థిగా నిలబడి ఓటమిచవిచూశారు. అనంతరం పార్టీలో అంతర్గత విభేదాలతో సింగనమల నియోజకవర్గంలో గ్రూపు రాజకీయాలు తారాస్థాయికి చేరుకున్నాయి. పలువార్లు సింగనమలపంచాయతీ చంద్రబాబు వరకు వెళ్ళింది. పలుమార్లు చంద్రబాబు చెప్పినా కానీ, నియోజకవర్గంలో అదే సీన్ రిపీట్ అవడంతో చంద్రబాబు నాయుడు సింగనమలలో బండారు శ్రావణికి ఇంచార్జ్ బాధ్యతలు తప్పించి ద్విసభ్య కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో గార్లదిన్నె మండలానికి చెందిన ముంటిమడుగు కేశవ రెడ్డి నార్పల మండలం చెందిన ఆలం నర్సా నాయుడు నాయుడుకి కమిటీలో వేశారు. ఈ కమిటీ వేయడంతో అనంతపురం జిల్లా తెలుగుదేశం కార్యాలయంలో శ్రావణి వర్గం ఆందోళనకు దిగింది. ప్రస్తుతం నియోజకవర్గంలో పార్టీ ఆదేశించిన కార్యకలాపాలు అన్నీ కూడా వేరువేరుగా చేసుకుంటూ వెళ్తున్నారు. బండారు శ్రావణి తన వర్గంతో కార్యక్రమాలు చేపట్టడం.. మరోవైపు ద్విసభ్య కమిటీ సభ్యులు పార్టీ కార్యక్రమాలు చేస్తూ వస్తున్నారు. ఇలా గ్రూపులుగా విడిపోయి పార్టీ కార్యక్రమాలు చేస్తుండడంతో నియోజకవర్గంలోని తెలుగుదేశం క్యాడర్ అయోమయ పరిస్థితిలో పడింది. ఈ క్రమంలోనే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత సాకే శైలజ తెదేపా తరఫున ఎమ్మెల్యేగా పోటీ చేస్తారని జిల్లాలో జోరుగా ప్రచారం సాగుతోంది. ఇటీవల చంద్రబాబు అరెస్టు నేపథ్యంలో అరెస్టును తప్పుపడుతూ సాకే శైలజనాథ్ పలుమార్లు మీడియాలో ఖండించారు. ప్రస్తుతం సింగనమల నియోజకవర్గం నుంచి వైకాపా అరాచకాలు ఎండగడుతూ రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకుడు ఎమ్మెస్ రాజు దాటిగా వ్యవహరిస్తున్నాడు. ఆయన కూడా తనకు పార్టీ టికెట్ ఇస్తారన్న ఆశాభావంతో పెద్ద ఎత్తున నియోజకవర్గంలో కలియ తిరుగుతున్నాడు. తెలుగుదేశం పార్టీ అధిష్టానం నియోజకవర్గంలో ఇప్పటికైనా గ్రూపు రాజకీయాలకు చెక్ పెట్టే విధంగా నిర్ణయం తీసుకొని పార్టీని బలోపేతం చేయాలని నియోజకవర్గం ప్రజలు చర్చించుకుంటున్నారు.

# క్రాస్ రోడ్స్ లో భూమా వారసులు



కర్నూలు, నవంబర్ 30,:వారసత్వ రాజకీయాలను కొనసాగించడం అంత సులువు కాదు. ప్రతి ఒక్కరికీ సాధ్యపడదు. కొందరే అందులో వారసత్వాన్ని అందిపుచ్చుకుంటారు. మరికొందరు మాత్రం వారసత్వ రాజకీయాలను కొనసాగించలేక చతికిలపడతారు. నంద్యాలలో భూమా కుటుంబం ఇదే పరిస్థితిని ఎదుర్కొంటుంది. నంద్యాలలో ఒకప్పుడు భూమా నాగిరెడ్డి అంటే తిరుగులేదు. ఇటు నంద్యాల, అటు ఆళ్లగడ్డ రెండు నియోజకవర్గాల్లోనూ ఆ కుటుంబానిదే పై చేయి. నంద్యాలను భూమా నాగిరెడ్డి, ఆళ్లగడ్డలో భూమా శోభానాగిరెడ్డిలు తమ అడ్డాగా చేసుకుని ఎన్నికయ్యారు. పార్టీ ఏది అన్నది కాదు కేవలం వ్యక్తిగత ఇమేజ్ తోనే వారు రాజకీయంగా రాణించగలిగారు. అయితే ఇద్దరి హఠాన్మరణంతో ఆ కుటుంబంలో వారసులు మాత్రం అంత రాణించలేకపోయారు. ఆళ్లగడ్డలో భూమా శోభానాగిరెడ్డి ప్రమాద వశాత్తూ మరణించడంతో ఆమె స్థానంలో కుమార్తె భూమా అఖిలప్రియ ఉప ఎన్నికల్లో ఏకగ్రీవమయ్యారు. తర్వాత చంద్రబాబు మంత్రివర్గంలో కేబినెట్ మంత్రి అయ్యారు. 2014లో గెలుపును గెలుపు అని చెప్పలేం. అదే భూమా అఖిలప్రియ టీడీపీ నుంచి 2019 ఎన్నికల్లో ఆళ్లగడ్డ నుంచి పోటీ చేసి గంగుల కుటుంబం చేతిలో ఓటమి పాలయ్యారు. దాదాపు 35 వేల మెజారిటీతో ఓటమి పాలు కావడం వెనక అనేక కారణాలున్నాయి. మంత్రి అయిన తర్వాత భూమా అనుచరులును పట్టించుకోకపోవడం, తల్లి అనుసరించిన బాట నడవకపోవడం ఆమెకు మైనస్ గా మారింది.. అలాగే భూమా నాగిరెడ్డి మరణం తర్వాత జరిగిన ఉప ఎన్నికల్లో భూమా బ్రహ్మానందరెడ్డి 2017లో జరిగిన ఉప ఎన్నికలలో నంద్యాల నుంచి గెలుపొందారు. మంత్రులందరూ అక్కడ మకాం వేసి మరీ గెలిపించుకున్నారు. ఉప ఎన్నిక కావడంతో సహజంగా అధికార పార్టీకి అనుకూలమైన తీర్పు వచ్చింది. అదే బ్రహ్మానందరెడ్డి 2019 ఎన్నికల్లో శిల్పా రవిచంద్రారెడ్డి చేతిలో 30 వేలకు పైగా ఓట్లతో ఓటమి పాలయ్యారు. తన బాబాయి చూపిన బాటలో పయనించాల్సిన బ్రహ్మానందరెడ్డి మాత్రం అక్కడ వట్టు నిలుపుకోలేకపోయారు. దీంతో అతనికి ఓటమి తప్పలేదు. 2019 ఎన్నికల్లో భూమా కుటుంబం రెండింటిలో ఓటమి పాలయి కుటుంబ పరువు ప్రతిష్టలను మంటగలిపింది. . ఇక తాజాగా వచ్చే ఎన్నికల్లో భూమా బ్రహ్మానందరెడ్డికి టిక్కెట్ ఇచ్చే పరిస్థితి లేదు. అక్కడ టీడీపీ ఇన్‌ఛార్జిగా పార్టీ నాయకత్వం ఎన్ఎండీ ఫరూక్ ను పార్టీ నియమించడంతోనే విషయం అర్థమయింది. దీనికి స్వయంకృతాపరాధమే కారణం. భూమా సన్నిహితులను వీళ్లు దూరం చేసుకుని శత్రువులను పెంచుకున్నారన్న ఆరోపణలున్నాయి. జనంలో ఉండకుండా, అనుచరులతో మమేకం కాకుండా సొంత వ్యాపారాలు చూసుకోవడం, వివాదాల్లో చిక్కుకోవడం, ఆస్తి సమస్యలు, భూ తగాదాలు ఇలా ఒక్కటేమిటి... అన్ని రకాలుగా భూమా వారసులు భ్రష?టు పట్టిపోయారన్న టాక్ రెండు నియోజకవర్గాల్లో వినపడుతుంది. ఇటు నంద్యాలలో ఇక భూమా కుటుంబం టిక్కెట్ ఆశలు వదులుకున్నట్లే. ఇక ఆళ్లగడ్డలో భూమా అఖిలప్రియకు టిక్కెట్ ఇస్తారా? లేదా? అన్నది చూడాల్సి ఉంది. ఒక్క ఎన్నిక.. అదీ ఉప ఎన్నికలతోనే వీరిద్దరూ రాజకీయంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

# ట్రూ అప్ భారం 7,500 కోట్లు




విజయవాడ, నవంబర్ 30,:ఆంధ్రప్రదేశ్ లో విద్యుత్ కొరత కారణంగా ప్రభుత్వం పెద్ద ఎత్తున బయట మార్కెట్ నుంచి కొనుగోలు చేసి ప్రజలకు సరఫరా చేస్తోంది. ఈ కారణంగా ప్రజలపై పెనుభారం పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పుడు కొత్తగా విద్యుత్ వినియోగదారులపై మరో ట్రూఅప్ భారం పడనుంది. ఇప్పటికే రెండు ట్రూఅప్‌లు భారం మోపిన డిస్కమ్‌లు ముచ్చటగా మూడోసారి మోపేందుకు సిద్ధమయ్యాయి. ఇప్పటికే ఒక బిల్లులో మూడు రకాలైన భారాలను వసూలు చేస్తున్నాయి. కొత్తగా రూ.7,200 కోట్లు వసూలు చేసేందుకు ఎపిఇఆర్‌సికి డిస్కమ్‌లు ప్రతిపాదనలు పంపాయి. ఏపీ ప్రజలపై ఇప్పటికే ఓ ట్రూ అప్, రెండు ఇంధన సర్ చార్జీలను వడ్డించారు. త్వరలో నాలుగో భారం పడనుంది. 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ట్రూఅప్ ప్రతిపాదనలను ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (ఎపిఇఆర్‌సి)కి ఇటీవల డిస్కమ్‌లు సమర్పించాయి. ఇఆర్‌సి అనుమతించిన దాని కంటే అదనంగా విద్యుత్ కొనడం వల్ల ఈఖర్చునువసూలు చేయదలిచినట్లు ప్రతిపాదనల్లో పేర్కొన్నాయి. ఇపిడిసిఎల్ రూ.2,800 కోట్లు, ఎస్‌పిడిసిఎల్ రూ.2,500 కోట్లు, సిపిడిసిఎల్ రూ.1,900 కోట్లు చొప్పున ప్రతిపాదించినట్లు సమాచారం. వీటిపై విచారణ జరిపిన అనంతరం ఎంత భారం వేయాలనేది ఎపిఇఆర్‌సి నిర్ణయిస్తుంది. దీనికోసం త్వరలోనే నోటిఫికేషన్ విడుదల చేసే అవకాశం ఉంది. రాష్ట్రంలో మూడు డిస్కమ్‌ల పరిధిలో 1.91 కోట్ల మంది వినియోగదారులు ఉన్నారు. అదనపు భారాలతో జనం గగ్గోలుఇప్పటికే విద్యుత్ బిల్లులు మోత మోగుతున్నాయని ప్రజలు గగ్గోలు పెడుతున్నా ప్రభుత్వం లెక్క చేయడం లేదు. డిస్కమ్‌లు రెండు ట్రూఅప్‌ల రూపంలో రూ.5,993 కోట్లను వసూలు చేస్తున్నాయి. 2014-19 కాలానికి సంబంధించిన ట్రూఅప్ రూ.2,910 కోట్లను 2022 ఆగస్టు నుంచి వసూలు చేస్తున్నాయి. ఇది కాకుండా 2021-22 సంవత్సరం ట్రూఅప్ రూ.3,083 కోట్లను ఈ ఏడాది ఏప్రిల్ నుంచి వసూలు చేస్తున్నాయి. ఇవి చాలవన్నట్లు కేంద్ర ప్రభుత్వం ఆదేశాలకు అనుగుణంగా నెలనెలా ట్రూఅప్ విధానం మే నుంచి అమల్లోకి తీసుకొచ్చింది. ఈ పేరుతో నెలకు యూనిట్‌కు రూ.0.40 పైసలు వసూలు చేస్తున్నాయి. ఈ భారం ఏడాదికి మూడువేల కోట్లపైనే ఉంది. నెల నెలా విధానం కాకుండా మరలా ఏడాది ముగిసిన తరువాత కూడా డిస్కమ్ లోటును భర్తీ చేసుకునేందుకు అదనపు వసూళ్లకు అవకాశం ఉంది. ఇప్పటికే వాడిన విద్యుత్‌తో పాటు అదనంగా ట్రూ అప్‌లు, ఇంధన సర్దుబాటు ఛార్జీలకే వినియోగదారులు 40 శాతం అదనంగా చెల్లించాల్సి వస్తోంది. సీఎం జగన్ నాలుగున్నరేళ్ల కిందట ప్రమాణస్వీకారం చేసినప్పుడు కరెంట్ రేట్లు భారీగా తగ్గించేస్తానని ప్రకటించారు. తీరా చూస్తే.. ఇప్పుడు కరెంట్ బిల్లులు రెట్టింపు అయ్యాయన్న విమర్శలు వస్తున్నాయి. కరెంట్ ఉత్పత్తిపై దృష్టి పెట్టకుండా.. పీపీఏలు రద్దు చేయడం, బొగ్గు నిల్వలు సరిపడా ఉంచుకోకపోవడం తో కరెంట్ సమస్యలు వస్తున్నాయని అధిక రేటుకు బయట మార్కెట్ నుంచి కొనుగోలు చేస్తున్నారు. ఆ భారం అంతా.. మళ్లీ ప్రజలపైనే వేస్తున్నారు. దీనిపై ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోంది.

## ప్రాణ త్యాగం చేసిన మహనీయునికి ఘన నివాళి



పల్నాడు జిల్లా. నరసరావుపేట. నవంబర్ 30 (ప్రజాపాలన ప్రతినిధి ): 1973వ సంవత్సరం హైదరాబాద్ విద్యుత్ శాఖ లో డ్రాఫ్ట్ మ్యాన్ గా విధులు నిర్వహిస్తూ తమ శాఖ వారికి పి ఆర్ సి విధానం ప్రవేశపెట్టాలని పోరాడి అలసి చివరకు తనకు తానుగా ప్రాణార్పణ చేసుకున్న ఎస్.ఏ. ఎస్ కామేశ్వరరావు 50వ వర్ధంతి ని పురస్కరించుకొని నరసరావుపేట డివిజన్ వి ద్యుత్ కార్యాలయం లో 327యూనియన్ వారి ఆధ్వర్యంలో కామేశ్వరరావు విగ్రహానికి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ విద్యుత్ శాఖ లో పని చేస్తున్న ప్రతి ఉద్యోగికి ఆయన దైవం తో సమానమని ఆయన చేసిన త్యాగం మరువలేనిదని ఆయన చేసిన ప్రాణ త్యాగం వలన ఈనాడు ప్రతి విద్యుత్ కార్మికుడు ఫలాలు అందుకుంటున్నారని అన్నారు. ప్రతి సంవత్సరం ఆ మహానుభావుడి త్యాగాన్ని గుర్తుంచుకొని ఆయనకు నివాళులర్పించాలని అన్నారు. కార్యక్రమానికి ముఖ్య అధితులుగా డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వై ఏడుకొండలు, ఏ ఈ లు పాల్గొన్నారు. కార్యక్రమ అనంతరం యూనియన్ సెక్రటరీ పర్యావేక్షణలో భోజన ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమం లో గుంటూరు జిల్లా రీజినల్ ప్రసిడెంట్ గద్దం శ్రీనివాసరావు, రీజినల్ సెక్రటరీ రవిశంకర్, నరసరావుపేట డివిజన్ యూనియన్ ప్రసిడెంట్ మద్దినేని రాజశేఖర్, వైస్ ప్రసిడెంట్ నాగరాజు, వర్కింగ్ ప్రసిడెంట్ తలారి కోటేశ్వరరావు, సెక్రటరీ జొన్నలగడ్డ ఆదిబాబు యూనియన్ నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరై విజయవంతం చేసిన ప్రతి వారికి యూనియన్ తరుపున సెక్రటరీ ఆదిబాబు ధన్యవాదములు తెలిపారు.



## "సలార్"..ఈ విషయంలో ఫ్యాన్స్ డిజప్పాయింట్




పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా శృతి హాసన్ హీరోయిన్ గా దర్శకుడు ప్రశాంత్ నీల్ తెరకెక్కించిన అవైటెడ్ భారీ చిత్రం "సలార్" కోసం ఇప్పుడు ఆడియెన్స్ ఇండియా వైడ్ గా ఎలా ఎదురు చూస్తున్నారో తెలిసిందే. ఇక ఈ సినిమా రిలీజ్ కి ఈ సినిమా ట్రైలర్ లాంచ్ కోసం కూడా నెక్స్ట్ లెవెల్ హైప్ నెలకొంది. కానీ ఒక విషయంలో మాత్రం ఫ్యాన్స్ డిజప్పాయింట్ గా ఉన్నట్టుగా తెలుస్తుంది.ట్రైలర్ రిలీజ్ హడావిడి సోషల్ మీడియాలో బాగానే ఉంది కానీ ఇప్పటికీ ఎలాంటి కొత్త పోస్టర్ లని రిలీజ్ చేయకపోవడం ప్రమోషన్స్ కూడా స్టార్ట్ చేయకపోవడం విషయంలో మాత్రం వారు డిజప్పాయింట్ గా ఉన్నారు. సినిమాపై ఉన్న హైప్ కి మేకర్స్ ఇస్తున్న ప్రమోషనల్ కంటెంట్ కి సంబంధం లేదని అనుకుంటున్నారు. మరి ట్రైలర్ రిలీజ్ తర్వాత నుంచి మంచి అగ్రెసివ్ ప్రమోషన్స్ సరికొత్త కంటెంట్ తో మేకర్స్ ఇదంతా ఏమన్నా మారుస్తారేమో చూడాలి.

## వైరల తన చిట్టి ఫాలోవర్ తో అల్లు అర్జున్ క్యూట్ వీడియో.!



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా ఇప్పుడు నటిస్తున్న భారీ చిత్రం "పుష్ప 2 ది రూల్'' కోసం అందరికీ తెలిసిందే. మరి ఈ చిత్రం షూట్ లో తాను ఇప్పుడు బిజీగా ఉండగా తాను తాజాగా తెలంగాణాలో జరుగుతున్న ఎన్నికల నిమిత్తం తన ఓటు హక్కుని కూడా వినియోగించడం జరిగింది. అయితే తాను ఓట్ వేసినట్టుగా తన సోషల్ మీడియా నుంచి పోస్ట్ చేయగా ఆ పిక్ వైరల్ గా మారింది.అయితే దీనితో పాటుగా ఓ వీడియో కూడా బన్నీపై వైరల్ గా మారింది. తాను ఓ చిన్నారితో మాట్లాడుతూ ఆమె ఇన్స్టాగ్రామ్ అకౌంట్ నుంచి ఆమెకి ఇంకా ఎక్కువమంది ఫాలో అవ్వండి అంటూ ఆమె తరపున మాట్లాడడం బన్నీ ఉదారతను చూపింది. దీనితో ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారగా ఆమె తన ఇన్స్టా ఐడిలో ఈ వీడియో షేర్ చేసింది. మరి ఈ వీడియోలో అసలు బన్నీ ఆ చిన్నారి ఏం మాట్లాడుకున్నారో చూడండి.

## యానిమల్.. బాక్సాఫీస్ వద్ద టోటల్ ఎంత రావాలంటే




రణబీర్ కపూర్ హీరోగా సందీప్ రెడ్డి వంగా దర్శకత్వం తెరకెక్కి ప్రేక్షకుల ముందుకి రాబోతున్న సినిమా యానిమల్. ఈ సినిమా డిసెంబర్ 1న ప్రపంచ వ్యాప్తంగా ఐదు భాషలలో థియేటర్స్ లోకి వస్తోంది. భారీ అంచనాల మధ్య రిలీజ్ అవుతోన్న ఈ సినిమాపై దర్శక, నిర్మాతలు చాలా నమ్మకంగా ఉన్నారు. కచ్చితంగా మూవీతో సాలిడ్ హిట్ కొడతామని అంచనా వేస్తున్నారు. ట్రైలర్ కి కూడా ఫుల్ పాజిటివ్ రెస్పాన్స్ రావడం, సూపర్ స్టార్ మహేష్ బాబు కూడా ప్రీరిలీజ్ ఈవెంట్ లో యానిమల్ సినిమాపై ప్రశంసలు కురిపించడం ఓ విధంగా కలిసొచ్చే అంశం అని చెప్పాలి. ఇదిలా ఉంటే ఈ సినిమాని 200 కోట్ల బడ్జెట్ తో నిర్మించినట్లు ఇప్పటికే క్లారిటీ ఇచ్చారు. టి-సిరీస్ ఈ మూవీ నిర్మాణంలో మేజర్ పార్టనర్. యానిమల్ మూవీ కేవలం నాన్ థియేట్రికల్ బిజినెస్ తోనే 70వ వంతు పెట్టుబడి తిరిగి వచ్చేసిందని తెలుస్తోంది. అందుకే థీయాట్రికల్ రిలీజ్ నేరుగా టి-సిరీస్ అన్ని రాష్ట్రాలలో డైరెక్ట్ గా రిలీజ్ చేయడానికి సిద్ధమైంది. ఒక్క తెలుగులోనే దిల్ రాజు ఈ చిత్రం రైట్స్ సొంతం చేసుకొని విడుదల చేస్తున్నారు. 15 కోట్లకి తెలుగు రైట్స్ ని దిల్ రాజు సొంతం చేసుకున్నారు. తెలుగులో కూడా మూవీ రిలీజ్ తర్వాత నిర్మాతకి ప్రాఫిట్ లో షేర్ ఇచ్చే విధంగానే ఒప్పందం జరిగిందని తెలుస్తోంది. ఈ సినిమాకి ఉన్న హైప్ చూస్తుంటే ఏ మాత్రం పాజిటివ్ టాక్ సొంతం చేసుకున్న మొదటి మూడు రోజుల్లోనే తెలుగులో బ్రేక్ ఈవెన్ అయిపోతుందని ట్రేడ్ పండితులు అంచనా వేస్తున్నారు. ఈ మూవీకి ఉన్న క్రేజ్ బట్టి ప్రపంచవ్యాప్తంగా మినిమం 350 – 400 కోట్ల బిజినెస్ చేస్తుందని అంటున్నారు. పాజిటివ్ టాక్ వస్తే మాత్రం యానిమల్ మూవీ కనీసం 700 కోట్ల గ్రాస్ లేదా అంతకంటే ఎక్కువ కలెక్ట్ చేస్తుందని భావిస్తున్నారు. బ్రేక్ ఈవెన్ మార్క్ అందుకోవాలంటే హిందీ థియేట్రికల్స్ నుంచి నిర్మాతలకు 50 కోట్ల షేర్ వస్తే సరిపోతుంది. అది రెండు రోజుల్లోనే వచ్చేసే అవకాశం ఉంది. ఈ లెక్కలు చూసుకుంటే ఏ విధంగా చూసుకున్న యానిమల్ తో నిర్మాతకి లాభాలు పక్కా అని తెలుస్తోంది.

## హాయ్ నాన్న బ్రేక్ ఈవెన్ టార్గెట్ ఎంతంటే




నేచురల్ స్టార్ నాని హీరోగా శౌర్యువ్ దర్శకత్వంలో తెరకెక్కి ప్రేక్షకుల ముందుకి వస్తోన్న చిత్రం హాయ్ నాన్న. ఈ మూవీ డిసెంబర్ 7న ప్రపంచ వ్యాప్తంగా ఐదు భాషలలో రిలీజ్ అవుతోంది. దసరా లాంటి బ్లాక్ బస్టర్ తర్వాత నాని నుంచి రాబోతున్న మరో పాన్ ఇండియా మూవీ హాయ్ నాన్న కావడం విశేషం. ఇదిలా ఉంటే ఈ సినిమా ఫాదర్ సెంటిమెంట్ తో తెరకెక్కడం వలన కచ్చితంగా ఫ్యామిలీ ఆడియన్స్ కి రీచ్ అయ్యే అవకాశం ఉంది. ఈ సినిమా ప్రమోషన్ యాక్టివిటీస్ అన్ని నాని దగ్గరుండి చూసుకుంటున్నారు. కచ్చితంగా ప్రేక్షకులని ఈ మూవీ ఆకట్టుకుంటుంది అనే నమ్మకంతో చిత్ర యూనిట్ ఉంది. ఇదిలా ఉంటే హాయ్ నాన్న దాదాపు 30 కోట్ల వరల్డ్ వైడ్ ప్రీ రిలీజ్ బిజినెస్ చేసిందని తెలుస్తోంది. దసరా తర్వాత హైయెస్ట్ బిజినెస్ ఈ సినిమాపైనే జరగడం విశేషం. నైజాం రిలీజ్ రైట్స్ 9 కోట్లకి అమ్ముడయ్యాయి. సీడెడ్ 2.8 కోట్లు, ఉత్తరంధ్ర 2.7 కోట్లు, గుంటూరు 1.8 కోట్లు తూర్పు గోదావరి 1.6 కోట్లు, పశ్చిమం : 1.4 కోట్ల, కృష్ణా : 1.5 కోట్లు, నెల్లూరు : 0.8 కోట్లు బిజినెస్ జరిగింది. ఇవి కాకుండా రెస్ట్ ఆఫ్ ఇండియా మొత్తం 2 కోట్ల వ్యాపారం జరగగా ఓవర్సీస్ లో ఆరు కోట్లకి రైట్స్ సోల్డ్ అవుట్ అయ్యాయి. ఓవరాల్ గా వరల్డ్ వైడ్ 29.6 కోట్ల బిజినెస్ హాయ్ నాన్న సినిమాపైన జరిగింది.సినిమాకి ఉన్న హైప్ కారణంగా మ్ ఒదటి రోజు ఓపెనింగ్స్ అయితే భాగానే వచ్చే అవకాశం ఉంది. పాజిటివ్ టాక్ సొంతం చేసుకుంటే మాత్రం తరువాత ఫ్యామిలీ ఆడియన్స్ తాకిడి పెరిగే ఛాన్స్ ఉంటుంది. అప్పుడు ఆటోమేటిక్ గా కలెక్షన్స్ పెరుగుతాయి. ఈ సినిమాకి సెన్సార్ క్లీన్ యు సర్టిఫికేట్ ఇచ్చింది. సినిమా రన్ టైం 155 నిమిషాలు ఉందని తెలుస్తోంది. మృణాల్ ఠాకూర్ మెయిన్ హీరోయిన్ గా నటించగా, శృతి హాసన్ కూడా ఓ కీలక పాత్రలో మూవీలో కనిపించబోతోంది.

## బాక్సాఫీస్.. నవంబర్ లో అన్ని షాకులే!




టాలీవుడ్ నుంచి ప్రతినెల పదుల సంఖ్యలో సినిమాలు రిలీజ్ అవుతుంటాయనే సంగతి అందరికీ తెలిసిందే. అయితే ఒక్కోనెల నిర్మాతలు, బయ్యర్లకు సినిమాలు సాలిడ్ సక్సెస్ తో పాటు లాభాలు తెచ్చి పెడుతూ ఉంటాయి. అయితే కొన్ని నెలలు మాత్రం నిరాశ తప్పదు. ఈ నవంబర్ కూడా టాలీవుడ్ లో బయ్యర్లకు నష్టాలు తప్పలేదు. అద్భుతం అనిపించుకునే సినిమా ఒకటి కూడా నవంబర్ లో రాకపోవడం గమనార్హం. ఈ నెలలో బజ్ క్రియేట్ చేసిన చాలా సినిమాలు ప్రేక్షకుల ముందుకి వచ్చాయి. వాటిలో కీడా కోలా, మా ఊరి పొలిమేర 2, కార్తీ హీరోగా నటించిన జపాన్, కార్తీక్ సుబ్బరాజు దర్శకత్వంలో వచ్చిన జిగర్తాండ డబుల్ ఎక్స్, అజయ్ భూపతి మంగళవారం, రీమేక్ సినిమా కోటబొమ్మాలి ఉన్నాయి. వీటిలో బయ్యర్లకు కొంతమేరకు లాభాలు తెచ్చి పెట్టిన సినిమా అంటే మా ఊరి పోలిమేర 2 మాత్రమే. మిగిలిన సినిమాలలో కొన్ని పాజిటివ్ టాక్ సొంతం చేసుకున్న కూడా థియేటర్స్ లో ఆశించిన స్థాయిలో కలెక్షన్స్ రాలేదు. వాటిలో మంగళవారం, జిగర్తాండ డబుల్ ఎక్స్ ఉన్నాయి. మంగళవారం సినిమాకి ఫుల్ పాజిటివ్ రివ్యూలు వచ్చాయి. అలాగే మంచి హైప్ తో రిలీజ్ అయ్యి సాలిడ్ గా ఓపెనింగ్స్ కూడా కలెక్ట్ చేసింది. తర్వాత ఆశించిన స్థాయిలో ప్రేక్షకులు రాకపోవడంతో బ్రేక్ ఈవెన్ అందుకోలేకపోయింది. బయర్లకు కొంత మేరకు నష్టాన్ని తీసుకొచ్చింది. డబ్బింగ్ మూవీ జిగర్తాండ డబుల్ ఎక్స్ కి కూడా పాజిటివ్ రివ్యూలు వచ్చిన కలెక్షన్స్ మాత్రం పెద్దగా రాలేదు. కార్తి జపాన్ సినిమా అయితే మొదటి రోజు నుంచే డివైడ్ టాక్ తో నడిచింది. తరుణ్ భాస్కర్ దర్శకత్వంలో వచ్చిన కీడా కోలా సినిమాకి ఓవర్సీస్, హైదరాబాద్ లో మాత్రమే బ్రేక్ ఈవెన్ కలెక్షన్స్ వచ్చాయి. మిగిలిన చోట్ల పెద్దగా ఆకట్టుకోలేదు. ఇక కోటబొమ్మాలి మూవీ కేవలం రెండు కోట్ల టార్గెట్ తో రిలీజ్ కావడం వల్ల బయ్యర్ల్లు సేఫ్ అయ్యారు. ఓవరాల్ గా నవంబర్ లో చెప్పుకోదగ్గ సాలిడ్ హిట్ అంటే అది మా ఊరి పొలిమేర 2 మాత్రమే.



## "పుష్ప 2" లో మరోసారి ఇండియాని షేక్ చేసే సాంగ్..!




పాన్ ఇండియా ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా రష్మికా మందన్నా హీరోయిన్ గా మన టాలీవుడ్ క్రియేటివ్ దర్శకుడు సుకుమార్ కాంబినేషన్ లో తెరకెక్కుతున్న భారీ పాన్ ఇండియా సీక్వెల్ చిత్రం "పుష్ప 2". మరి హడావుడి లేకుండా ప్లానింగ్ ప్రకారం రిలీజ్ కి సిద్ధం అవుతున్న ఈ సినిమాలో చాలానే సర్ప్రైజ్ లు ప్లాన్ చేసారు. అయితే ఫస్ట్ పార్ట్ లో దేవిశ్రీప్రసాద్ ఇచ్చిన పాటలు కానీ వాటికి బన్నీ వేసిన హుక్ స్టెప్స్ లని ఏ లెవెల్ రీచ్ సొంతం చేసుకున్నాయో తెలిసిందే.మరి ఆ సాంగ్స్ లో శ్రీవల్లి కూడా ఒకటి. అయితే ఈ సాంగ్ కి వర్క్ చేసిన ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ మళ్లీ పార్ట్ 2 లో కూడా ఓ సాంగ్ చేసినట్టుగా ఇప్పుడు కన్ఫర్మ్ అయ్యింది. తాను రీసెంట్ గా సుకుమార్ ని కలవడంపై పోస్ట్ పెట్టిన జానీ మాస్టర్ లాస్ట్ లో తమ సాంగ్ కోసం కూడా వైట్ చెయ్యండి అంటూ కన్ఫర్మ్ చేసాడు. దీనితో పుష్ప 2 లో కూడా క్రేజీ సాంగ్ ఉందని అర్థం అయిపోయింది. మరి దీనితో వీరు మళ్లీ ఇండియాని తమ హుక్ స్టెప్ తో షేక్ చేస్తారేమో చూడాల్సిందే.

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.